తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
బుధవారం
24 ఏప్రిల్ 2024
సంపుటి : 01
సంచిక : 326
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## కొడంగల్ ప్రజల ఆశీర్వాదం వల్లే
# సీఎం అయ్యా



- శత్రువు చేతిలో డీకే అరుణ కత్తిలా మారారుబీజేపీ
- బీఆర్ఎస్ పార్టీలు కుట్రలు చేస్తున్నారు
- 70 ఏళ్లలో పాలమూరుకు ఎంతో అన్యాయం జరిగింది
- కొడంగల్ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి

**తరంగాలు-కొడంగల్**

శత్రువు చేతిలో డీకే అరుణ కత్తిలా మారారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొడంగల్ ప్రజల ఆశీర్వాదం వల్లే తాను తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యానన్నారు. 33 వేల ఓట్ల మెజార్టీతో తనని గెలిపించారని తాను నామినేషన్ వేశాక ఒక్కసారి కూడా కొడంగల్ రాలేదని తెలిపారు. అయినా కొడంగల్ ప్రజలు తనని గుండెల్లో పెట్టుకుని చూశారని సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ పర్యటనలో పేర్కొన్నారు. కేసీఆర్‌లా తాను ఫామ్ హౌస్‌కు పరిమితమవ్వలేదని రోజుకు 18 గంటలు కష్టపడుతున్నాని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి రాలేదని కానీ పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి 5 సార్లు వచ్చానని అన్నారు. బీజేపీ- బీఆర్ఎస్ పార్టీలు కుట్రలు చేస్తున్నారని పేర్కొన్నారు. 70 ఏళ్లలో పాలమూరుకు ఎంతో అన్యాయం జరిగందన్నారు. కృష్ణా-వికారాబాద్ రైల్వే లైన్‌లో ఎలాంటి పురోగతి లేదని చెప్పారు. అధికారం చేపట్టిన వంద రోజుల్లోనే కొడంగల్‌కు 5 వేల కోట్ల రూపాయల -మిగతా 2 లో



## రామ్‌దేవ్ బృందానికి సుప్రీంకోర్టు చురకలు

- మీ ప్రకటనల పరిమాణంలో ఉందా?
- సుప్రీంకోర్టులో ప్రకటన చేసిన తర్వాత కూడా ప్రకటనలా?
- విలేకరుల సమావేశం నిర్వహించడం ఏంటి?

**తరంగాలు-న్యూఢిల్లీ,**

పతంజలి తప్పుదోవ పట్టించే ప్రకటనల కేసు (పీటీఐ)పై విచారణ కోసం యోగా గురు రామ్‌దేవ్ సుప్రీంకోర్టుకు వచ్చారు. తప్పుదోవ పట్టించే ప్రకటనలపై సుప్రీం కోర్టులో విచారణ సందర్భంగా పతంజలి ఆయుర్వేద్, 67 వార్తాపత్రికల్లో క్షమాపణలు ప్రచురించామని, కోర్టు పట్ల తమకు అత్యంత గౌరవం ఉందని, తమ తప్పులు పునరావృతం కాబోవని పేర్కొంది. పతంజలి వార్తాపత్రికలలో పెట్టిన క్షమాపణ పరిమాణం దాని ఉత్పత్తులకు సంబంధించిన పూర్తి పేజీ ప్రకటనలను పోలి ఉందా అని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ప్రకటనలో, "మా న్యాయవాదులు సుప్రీంకోర్టులో ప్రకటన చేసిన తర్వాత కూడా ప్రకటనలను ప్రచురించడం, -మిగతా 2 లో

## నేడు ఇంటర్ ఫలితాలు విడుదల

- 30న విడుదల కాలున్న టెన్త్ ఫలితాలు
- తెలంగాణ విద్యాశాఖ వెల్లడి



**తరంగాలు-హైదరాబాద్,**

తెలంగాణలో పదో తరగతి పరీక్షా ఫలితాలను ఈ నెల 30న మంగళవారం విడుదల చేయనున్నారు. ఆ రోజు ఉదయం 11 గంటలకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయంలో ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం విడుదల -మిగతా 2 లో

# కాంగ్రెస్ హయాంలో,హనుమాన్ చాలీసా,విన్నానేరమే



- మత విశ్వాసాలను అనుసరించడం కూడా కష్టంగా ఉండేది
- నేను చేసిన 90 సెకన్ల ప్రచారం కాంగ్రెస్‌ని భయపెట్టింది
- కాంగ్రెస్ పార్టీపై ప్రధాని నరేంద్రమోడీ విమర్శలు

**తరంగాలు-టోంక్,**

కాంగ్రెస్ పార్టీపై ప్రధాని నరేంద్రమోడీ విమర్శల దాడిని పెంచారు. రాజస్థాన్ టోంక్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న సమయంలో ఒకరు తమ మత విశ్వాసాలను అనుసరించడం కూడా కష్టంగా ఉండేదని అన్నారు. ఆ పార్టీ హయాంలో హనుమాన్ చాలీసా వినడం కూడా నేరమే అని ఆరోపించారు. దేశం మొత్తం హనుమాన్ జయంతి జరుపుకుంటున్న వేళ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇటీవల రాజస్థాన్ బన్స్వారా ర్యాలీలో 'సంపదని పంచడం'పై తాను చేసిన వ్యాఖ్యల్ని ప్రధాని మోడీ మరోసారి ప్రస్తావించారు. ఈ వ్యాఖ్యలు కాంగ్రెస్, ఇండియా కూటమికి కోపం తెప్పించాయని, వారు ప్రతీచోట నరేంద్రమోడీని విమర్శించడం ప్రారంభించారని అన్నారు. బెంగళూర్‌లో -మిగతా 2 లో



## రేవంత్ హామీలు నమ్మశక్యం కాదు

- డబ్బులు లేకుండా రుణమాఫీ ఎలా సాధ్యం
- మల్కాజిగిరి అభివృద్ధి బాధ్యత తనదేనన్న ఈటెల

**తరంగాలు-హైదరాబాద్**

సిఎం రేవంత్ రెడ్డి హామీలు నమ్మశక్యంగా లేవని, డబ్బులు లేకుండా రుణమాఫీ ఎలా సాధ్యం అవుతుందని అన్నారు. ఇందుకు రాష్ట్ర ఖజానానే నిదర్శనమని అన్నారు. మల్కాజిగిరి అభివృద్ధి బాధ్యత తనదేనన్న ఈటెల మల్కాజ్‌గిరి అభివృద్ధి నా భాద్యత అంటూ ప్రజలకు హామీనిచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి నాలుకకు నరం లేకుండా హామీలు ఇస్తున్నారని, ఆగస్టులో తప్పకుండా రైతు రుణమాఫీ చేస్తానంటూ నమ్మబలికిస్తున్నాడని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా తెలిసిన వాడిగా నమ్మలేకపోతున్నానని ఈటల రాజేందర్ అన్నారు. మంగళవారం మల్కాజిగిరి వినాయక్‌నగర్ డివిజన్ పరిధిలోని బండచెరువు మార్నింగ్ వాకర్స్‌తో సమావేశం అనంతరం తరుణ ఎవెన్యూ గేటెడ్ -మిగతా 2 లో

## కాంగ్రెస్ ప్రభుత్వంలో
# మోసం పార్టులు

- ఇప్పుడు రెండో పార్ట్ మొదలయ్యిందన్న కెటిఆర్
- 12 స్థానాల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలి
- అటు ఎన్డీఏ, ఇటు యూపీఏ ఇద్దరూ కేసీఆర్ వద్దకు వచ్చి దండం పెడుతారు.
- పట్నం మహేందర్ రెడ్డి తల్లి లాంటి పార్టీకి మోసం చేశారు



**తరంగాలు-రంగారెడ్డి,**

అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మోసం పార్ట్-1 నడిచింది.. పార్లమెంట్ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో మోసం పార్ట్-2 సీక్వెల్ నడుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. పంద్రాగస్టులోగా రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి మోసానికి యత్నిస్తుందని ఆయన తెలిపారు. చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ నామినేషన్ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ ప్రసంగించారు. తెలంగాణలో 17 ఎంపీ స్థానాలకు గానూ 12 స్థానాల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. ఈ ఎన్నికల్లో ఎన్డీయేకు 220 సీట్లు, యూపీఏ 150 సీట్లు దాటే పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో -మిగతా 2 లో



## కేజ్రీవాల్,కవితకు 14 రోజుల రిమాండ్

కవిత కేసుపై నేడు మరోమారు విచారణ

న్యూఢిల్లీ,
దిల్లీ మద్యం కేసులో అరెస్టయిన ఆప్ జాతీయ కన్వీనర్, దిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, భారాస ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీని రౌస్ అవెన్యూ కోర్టు పొడిగించింది. ఈ కేసులో ఇద్దరికీ మరో 14 రోజుల పాటు కస్టడీని పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. మే 7న ఈ నేతలిద్దరినీ కోర్టు ఎదుట హాజరుపరచాలని న్యాయమూర్తి ఆదేశించారు. 2021-22 నాటి దిల్లీ మద్యం విధానంలో అవకతవకలు జరిగాయంటూ -మిగతా 2 లో

# కొడంగల్ ప్రజల వల్లే సీఎంఅయ్యా

(మొదటి తరువాయి)

నిధుల తీసుకొచ్చామని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. 4 వేల కోట్ల రూపాయలతో మక్తల్- నారాయణపేట్- కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని తీసుకొచ్చామని.. దీంతో లక్షా 30 వేల ఎకరాలకు నీటిని ఇస్తామని అన్నారు. కృష్ణా జలాలను అడ్డుకున్నది డీకే అరుణ అని ఫైర్ అయ్యారు. పాలమూరు అభివృద్ధిని అడ్డుకుంది డీకే అరుణ అని అన్నారు. తనకు డీకే అరుణపై కోపం లేదని తెలిపారు. శత్రువు చేతిలో సురకత్తివై డీకే అరుణ పాలమూరు కడుపును పొడుస్తున్నారని మండిపడ్డారు. పదేళు నరేంద్ర మోదీ ప్రధానిగా ఉన్నా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎందుకు తేలేదని సీఎం రేవంత్ రెడ్డి డీకే అరుణపై విమర్శల వర్షం గుప్పించారు. పాలమూరు మీద సవతి ప్రేమ చూపించిన కేసీఆర్ పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును కమీషన్ల కోసం వాడుకున్నారని ఫైర్ అయ్యారు. ఐదేళ్లు తనకు అండగా ఉండండి వందేళ్ల అభివృద్ధి చేసుకుందామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇప్పటికే 5 గ్యారంటీలను అమలు చేశామని.. పంద్రాగస్టులోపు రైతురుణ మాఫీ చేస్తామని తెలిపారు. తాను బాధ్యత తీసుకున్న రోజు రూ. 3900 కోట్ల లోటు బడ్జెట్ ఉందని 5 నెలల్లో రూ. 26 వేల కోట్లు అప్పు కట్టానని స్పష్టం చేశారు. ఆర్టీసీ సంస్థ నష్టాల్లో ఉంటే ఆదుకున్నామని తెలిపారు. ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తే బీఆర్ఎస్ పార్టీని రద్దు చేసుకుంటారా అని సీఎం రేవంత్ రెడ్డి హరీశ్ రావుకు సవాల్ విసిరార

# నేడు ఇంటర్ ఫలితాలు విడుదల

(మొదటి తరువాయి)

చేస్తారు. ఈ మేరకు ఎస్ఎస్ సీ బోర్డు అధికారికంగా ప్రకటించింది. తెలంగాణలో పదో తరగతి పరీక్షలు మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకూ జరగ్గా.. రాష్ట్రవ్యాప్తంగా 5,08,385 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో 2,57,952 మంది బాలురు కాగా.. 2,50,433 మంది బాలికలు. ఏప్రిల్ 3 నుంచి జవాబు పత్రాల స్పాట్ వాల్యూయేషన్ పక్రియ మొదలైంది. ఏప్రిల్ 20తో మూల్యాంకనం పూర్తైంది. రాష్ట్రంలో 11 జిల్లాల్లోని 19 కేంద్రాల్లో ఈ వ్యాల్యూయేషన్ పక్రియ చేపట్టారు. అయితే.. గతేడాదితో పోలిస్తే.. ఈ ఏడాది 10వ తరగతి పరీక్షలు తొందరగా ప్రారంభమైన విషయం తెలిసిందే. అలాగే.. ఫలితాలు కూడా కొంత ముందుగానే విడుదల చేస్తున్నారు. అటు, తెలంగాణ ఇంటర్ ఫలితాలు ఈ నెల 24న ఉదయం 11 గంటలకు విడుదల కానున్నాయి. ఇంటర్ విద్యా మండలి కార్యాలయంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం విడుదల చేయనున్నట్లు ఇంటర్ విద్యా మండలి కార్యదర్శి శ్రుతి ఓజా తెలిపారు. ఇంటర్ ఫస్టియర్, సెకండ్ ఇయర్ పరీక్షల ఫలితాలను ఒకేసారి విడుదల చేయనున్నారు. రాష్ట్రంలో ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరిగిన విషయం తెలిసిందే. ఈ ఏడాది ఇంటర్ పరీక్షలకు దాదాపు 9,80,978 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో.. 4,78,527 మంది ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు కాగా.. 4,43,993 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఉన్నారు. ఇక ఒకేషనల్ కోర్సులకు సంబంధించి మొదటి సంవత్సరం 48,277 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం 46,542 మంది విద్యార్థులు ఉన్నారు.

# రేవంత్ హామీలు నమ్మశక్యం కాదు


(మొదటి తరువాయి)

కమ్యునిటీ నిర్వాహకులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఈటల మాట్లాడారు. లిక్కర్ పై వచ్చే ఆదాయం పాజిటివ్ ఆదాయం కాదని అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటే లక్షల కోట్ల నిధులు కావాలని, ఆదాయం లేకుండా ఏ విధంగా హామీలు అమలు చేస్తారో ప్రజలే ఆలోచించాలని ఈటల రాజేందర్ అన్నారు. ఎలక్షన్ ఓరియంటెడ్ తప్ప పీపుల్స్ ఓరియంటెడ్ ప్రోగ్రామ్ గురించి రేవంత్‌రెడ్డి ఆలోచన చేయడం లేదని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రాజ్యలక్ష్మి, నాయకులు వికే మహేష్, తరుణ ఎన్‌క్లేవ్ గేటెడ్ కమ్యునిటీ ప్రతినిధి జయకుమార్‌లతో పాటు పలువురు బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఈటల రాజేందర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అల్వాల్ సర్కిల్ పరిధిలోని వెంకటాపురం డివిజన్‌లో ఆయన నాయకుల, కార్యకర్తలతో కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజలందరూ పెద్ద ఎత్తున ఎన్నికల్లో పాల్గొని కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను గెలినించాలని ఈటల కోరారు. అంతకు ముందు ఆయన స్థానికుడైన తాటికొండ పట్టాభి నివాసంలో బ్రేక్‌ఫాస్ట్?కు హాజరై పలు విషయాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ కౌన్సిలర్ కృష్ణారెడ్డి, మాణిక్యారెడ్డి, శేఖర్, రవికిరణ్, లక్ష్మణ్, మురళీ, మహేందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, సుజాత పాల్గొన్నారు.

# గిరిజన తండాలను అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిది...

## -చల్లా ధర్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే.

తరంగాలు /పరకాల:



గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటుచేసి అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మంగళవారం ఎల్గూరు స్టేషన్, నర్సనగర్, బిక్కోజీనాయక్ తండ గ్రామాలలో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చింది.ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయిందని విమర్శించారు. వరంగల్ పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో గడప గడపకి తిరుగుతూ కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరించాలన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయాంలో హనుమాన్ చాలీసా" విన్నా నేరమే

(మొదటి తరువాయి)



ఇటీవల ఓ షాప్ కీపర్ హనుమాన్ చాలీసా వింటున్న క్రమంలో మరో వర్గానికి చెందిన యువకులు తీవ్రంగా కొట్టారు. దీనిని ప్రస్తావిస్తూ ప్రధాని మాట్లాడారు. " ఒక పేదవాడు తన చిన్న దుకాణంలో హనుమాన్ చాలీసా వింటూ కూర్చున్నాడు. అతడిని రక్తం కారేలా కొట్టారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నడుపుతోంది." అని అన్నారు. "అయోధ్య రామ మందిర ఆహ్వానాన్ని తిరస్కరించారు కాబట్టి, వారి సహాయకులు, అనుచరులు హనుమాన్ చాలీసా వింటున్న ప్రజల్ని సులభం కొట్టవచ్చు." అని చెప్పారు. మీ సంపదను లాక్కుని ఎంపికైన వ్యక్తులకు పంచేందుకు కాంగ్రెస్ కుట్ర పన్నుతుందనే సత్యం దేశం ముందుందని చెప్పారు. "రెండు మూడు రోజుల క్రితం, నేను కాంగ్రెస్ ఓటు బ్యాంక్ రాజకీయాలరు, బుజ్జగింపు రాజకీయాలను బయటపెట్టాను. ఇది కాంగ్రెస్, ఇండియా కూటమిని కోపం తెప్పించింది. వారు ప్రతీ చోట ప్రధాని మోడీని దుర్వినియోగం చేయడం ప్రారంభించారు. నిజాలకు కాంగ్రెస్ ఎందుకు భయపడుతోంది..?" అని ప్రధాని మోడీ అన్నారు. తాను చేసిన 90 సెకన్ల ప్రచారం కాంగ్రెస్‌లో భయనాన్ని పెంచిందని అన్నారు. మీ ఆస్తుల్ని లాక్కుని ప్రత్యేక వ్యక్తులకు పంచడానికి కాంగ్రెస్ కుట్రలు చేస్తుందనే సత్యాన్ని చెప్పానని అన్నారు. చివకు వారు మన తల్లులు, సోదరీమణుల బంగారాన్ని, మంగళసూత్రాలను కూడా వదిలిపెట్టబోరని నిన్న అన్నారు. ప్రజల సంపదపై సర్వే చేస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో రాసి ఉందని, సంపదపై ఎక్స్‌రే చేస్తామని కాంగ్రెస్ నాయకుడు ఒక ప్రసంగంలో చెప్పారని, మోడీ రహస్యాన్ని బయటపెట్టడానే మీ రహస్య ఎజెండా బయటపడిందని మీరు భయపడుతున్నారని ప్రధాని అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఒకరి విశ్వాసాన్ని అనుసరించడం కష్టమని ప్రధాని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో హనుమాన్ చాలీసా వినడం కూడా నేరంగా మారిందని ఆయన అన్నారు. ఇక, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే మన సైనికులకు వన్ ర్యాంక్ వన్ పెన్షన్ అమలు జరిగేది కాదని నరేంద్ర మోడీ అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉంటే దేశంలో ఎక్కడో ఒక చోట బాంబు పేలుళ్లు జరిగేవన్నారు. రాజస్థాన్ లో వరుస పేలుళ్ల నిందితులను కాంగ్రెస్ కాపాడి పాపానికి పాల్పడిందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలో ఉంటే అవినీతికి కొత్త మార్గాలను అన్వేషిస్తుంది.. కాంగ్రెస్ హయాంలో మహిళలపై జరిగిన అఘాయిత్యాలు రాజస్థాన్ నెంబర్-1 స్థానంలో ఉందని ఎద్దేవా చేశారు. అలాగే, తనకు దేశ ప్రజలందరి ప్రేమ, ఆశీస్సులు, ఉత్సాహం లభించాయని ప్రధాని మోడీ చెప్పారు. ఈ రోజు హనుమాన్ జయంతి శుభ సందర్భంగా.. ప్రతి ఒక్కరికీ నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని నరేంద్ర మోడీ వెల్లడించారు.కాగా, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు దళితులు, వెనుకబడిన తరగతుల రిజర్వేషన్లను విచ్ఛిన్నం చేసి వారి ప్రత్యేక ఓటుకు ప్రత్యేక రిజర్వేషన్లు ఇవ్వాలని కోరుకున్నారని ప్రధాని మోడీ తెలిపారు. అయితే, రాజ్యాంగం దానికి పూర్తిగా వ్యతిరేకం అన్నారు. దళితులు, వెనుకబడిన తరగతులు, గిరిజనులకు బాబా సాహెబ్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ హక్కును మత ప్రాతిపదికన ముస్లింలకు ఇవ్వాలని ఇండియా కూటమి కోరుతుంది.. కాంగ్రెస్ చేస్తున్న ఈ కుట్రలకు.. దళితులు, వెనుకబడిన తరగతులు, గిరిజనులకు రిజర్వేషన్లు రద్దు చేయడం గానీ, మతం ఆధారంగా విభజించడం గానీ కుదరదు అని ప్రధాని మోడీ తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో మోసం పార్టులు

(మొదటి తరువాయి)



ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీకి 12 సీట్లు కట్టబెడితే.. అటు ఎన్డీఏ, ఇటు యూపీఏ ఇద్దరూ కేసీఆర్ వద్దకు వచ్చి దండం పెడుతారు. తెలంగాణకు ఏం కావాలంటే అది చేస్తాం.. మాకు మద్దతివ్వండి అనే పరిస్థితి వస్తుంది. కాబట్టి ఈ ఎన్నికల్లో గులాబీ శ్రేణులు గట్టిగా పోరాడి మెజార్టీ స్థానాల్లో గెలిచే ప్రయత్నం చేయాలని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రంజిత్ రెడ్డి ఎంపీగా, పట్నం మహేందర్ రెడ్డి మంత్రిగా పదవులు అనుభవించిన వారు తల్లి లాంటి పార్టీకి మోసం చేశారు. ఈ ఎన్నికల్లో రంజిత్ రెడ్డి, పట్నం మహేందర్ రెడ్డి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉంది. అధికారం పోగానే పార్టీ నుంచి పిరికిపందల్లా జారుకున్నారు. 93 కులాలను ఐక్యం చేసిన బాహుబలి కాసాని జ్ఞానేశ్వర్. ఒక బలమైన నాయకుడు బలహీన వర్గాలకు గొంతుకై నిలబడ్డాడు. అలాంటి కాసానిని గెలిపించాలి. బలహీన వర్గాలకు రాజ్యాధికారం కావాలంటే కాసానిని గెలిపించి బీసీల సత్తా చూపించాలని కేటీఆర్ అన్నారు. అరచేతిలో వైకుంఠం చూపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలను ప్రజలకు గుర్తు చేయాలి. రుణమాఫీ, రైతుబంధు వంటి అంశాలను గుర్తు చేయాలి. అసెంబ్లీ ఎన్నికల్లో అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మోసం పార్ట్-1 నడిచింది.. పార్లమెంట్ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో మోసం పార్ట్-2 సీక్వెల్ నడుస్తోంది. రైతు రుణమాఫీ పంద్రాగస్టు లోపు చేస్తామంటున్నారు. మళ్లీ మోసపోదామా..? ఒకసారి మోసపోయింది చాలదా..? ఒక్కసారి మోసపోతే మోసం చేసినోనిది తప్పు అయితది. రెండోసారి మోసపోతే ఎవడైతే నమ్మిండో వారిది తప్పు అయితదని కేటీఆర్ పేర్కొన్నారు.

# రామ్‌దేవ్ బృందానికి సుప్రీంకోర్టు చురకలు

(మొదటి తరువాయి)

విలేకరుల సమావేశం నిర్వహించడం తప్పు" అని పతంజలి క్షమాపణలు కోరింది. పతంజలి ప్రకటనల కోసం రూ. 10 లక్షలు ఖర్చయిందని సుప్రీంకోర్టులో పేర్కొంది. సుప్రీంకోర్టు విచారణకు ముందు వారం రోజుల తర్వాత ఎందుకు క్షమాపణలు చెప్పారని జస్టిస్ హిమా కోహ్లీ, జస్టిస్ అహ్సనుద్దీన్ అమానుల్లాతో కూడిన ధర్మాసనం ప్రశ్నించింది. "క్షమాపణ మీ ప్రకటనల పరిమాణంలోనే ఉందా?" జస్టిస్ హిమా కోహ్లీ అన్నారు. బాబా రామ్‌దేవ్, ఆచార్య బాలకృష్ణ వ్యక్తిగతంగా కోర్టుకు హాజరయ్యారు.ఇతర ఎఫ్ఎంసీజీలు కూడా తప్పుదోవ పట్టించే ప్రకటనలను ప్రచురిస్తున్నాయని సుప్రీం కోర్టు పేర్కొంది. ఇది ముఖ్యంగా చిన్నారులు, పాఠశాలలకు వెళ్లే పిల్లలు, సీనియర్ సిటిజన్లు.. వారి ఉత్పత్తులను వినియోగిస్తున్న వారి ఆరోగ్యంపై ప్రభావం చూపుతోందని అని జస్టిస్ హిమా కోహ్లీ అన్నారు. డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెమెడీస్ యాక్ట్ దుర్వినియోగం కాకుండా ప్రభుత్వం తీసుకున్న చర్యలను పరిశీలించాలని ఈ కేసులో వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖను అభ్యర్థించాల్సిన అవసరం ఉందని కోర్టు పేర్కొంది. గతంలో రామ్‌దేవ్ బాబా, ఎండీ బాలకృష్ణ క్షమాపణలు పరిశీలిస్తామని.. వారం రోజుల్లోగా బహిరంగ క్షమాపణలు చెబుతూ ప్రకటనలు ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ క్రమంలోనే నేడు ఆ కేసుపై విచారణ జరిపింది. అల్లోపతిని, వైద్యులను చులకన చేసే ప్రకటనలు చేస్తోందని పతంజలిపై 2022, ఆగస్టులో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ).. సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. దీనిపై విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం గతేడాది నవంబర్ 21న పతంజలికి వార్నింగ్ ఇచ్చింది. అయినప్పటికీ తీరు మార్చుకోకపోవడంతో ఫిబ్రవరి 27న పతంజలి ప్రకటనలపై నిషేధం విధించి ంది.

# కేజ్రీవాల్,కవితలకు 14 రోజుల రిమాండ్

(మొదటి తరువాయి)

తేదీల్లో అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈడీ కస్టడీ ముగిసిన తర్వాత వీరిద్దరూ తిహాడ్ జైలులోనే ఉంటున్నారు. మరోవైపు, ఇటీవల సీబీఐ కవితను తన కస్టడీకి తీసుకొని విచారించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా.. కవిత బెయిల్ పిటిషన్‌పైనా ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు విచారణ చేపట్టింది. ఈడీ తరఫున జోయబ్ హుస్సేన్ వాదనలు వినిపించారు. కవితకు బెయిల్ ఇవ్వొద్దని వాదించారు. కవిత అరెస్టు చట్టబద్ధంగానే జరిగిందని, సెక్షన్ 19కి అనుగుణంగా జరిగినట్లు ఈడీ తరఫు న్యాయవాది వివరించారు. కవితను అరెస్టు చేయవద్దని సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఇవ్వలేదు. 2023 సెప్టెంబర్ 26న ఈడీ తదుపరి 10 రోజులు సమన్లు ఇవ్వబోమని అండర్ టేకింగ్ ఇచ్చింది. మార్చి 15న సాయంత్రం 5.20 గంటలకు ఆమెను అరెస్టు చేశాం. తనపై బలవంతపు చర్యలు తీసుకోవద్దని సుప్రీంకోర్టులో కవిత పిటిషన్ వేశారు. సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌ను మార్చి 19న ఆమె ఉపసంహరించుకున్నారు. కవితకు వ్యతిరేకంగా శరత్‌చంద్రారెడ్డి, బుచ్చిబాబు, మాగుంట శ్రీనివాసులు రెడ్డి, రాఘవ వాంగ్మూలాలు ఇచ్చారు. కవితను సూర్యాస్తమయం లోపే అదుపులోకి తీసుకున్నాం. కవిత అరెస్టు సాయంత్రం 5.20గంటలకు జరిగింది.కవిత అరెస్టు రోజు హైదరాబాద్‌లో సూర్యాస్తమయం సాయంత్రం 6.26గంటలకు అయ్యింది. ఇండోస్పిరిట్స్ కంపెనీలో కవిత బినామీగా అరుణ్ పి÷-లళై ఉన్నారు. అరెస్టుకు గల కారణాలు చెప్పి కవిత సంతకం తీసుకున్నాం. అరెస్టు చేసిన 24గంటల్లో కోర్టులో హాజరుపరిచాం. సౌత్‌గ్రూప్‌లోని ఇతర వ్యక్తులకు ప్రేమ్ మండూరి బినామీగా ఉన్నారు' అని ఈడీ తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. దీనిపై సుదీర్ఘ వాదనలు వినిపించేందుకు అవకాశం ఇవ్వాలని న్యాయస్థానాన్ని కోరారు. దీంతో తదుపరి విచారణను కోర్టు బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేసింది. ఈడీ వాదనలు పూర్తయిన తర్వాత కవిత తరఫు న్యాయవాదులు కౌంటర్ వాదనలు వినిపించనున్నారు. ఈ క్రమంలో దేశ వ్యాప్తంగా పెనుసంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత .. ఇప్పట్లో జైలునుంచి బయటికి వచ్చే పరిస్థితులు మాత్రం అస్సలు కనిపించట్లేదు. జైలు నుంచి బయటికి రావడానికి బెయిల్ కోసం కవిత చేస్తున్న విశ్వప్రయత్నాలన్నీ విఫలం అవుతున్నాయ్.! ఎందుకంటే.. ఈ కేసులో కవిత పాత్ర కీలకంగా ఉందని.. ఈడీ, సీబీఐ బలమైన ఆధారాలు చూపిస్తుండటంతో కోర్టుల్లో వరుస షాక్‌లు తగులుతున్నాయి. మంగళవారం నాటితో సీబీఐ, ఈడీ కస్టడీ ముగియడంతో.. ప్రత్యేక కోర్టు రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచి.. మరో 14 రోజులు కస్టడీకి ఇవ్వాలని దర్యాప్తు సంస్థలు కోరగా కోర్టు అనుమతిచ్చింది. మే-7 తారీఖు వరకు కవిత కస్టడీలోనే ఉండనున్నారు. కోర్టు ఆదేశాల మేరకు కవితను మళ్లీ తీహార్ జైలుకు సీబీఐ అధికారులు తరలించారు. కాగా.. ఈసారి కవిత విషయంలో ఎలాంటి కొత్త విషయాలను ఈడీ, సీబీఐ అధికారులు జతచేయలేదు. మరోవైపు.. కవిత కస్టడీ అవసరం లేదంటూ ఆమె తరపు లాయర్ వాదించినప్పటికీ.. సాక్ష్యాలను తారుమారు చేసే అవకాశం ఉందని, కేసు విచారణ పురోగతిపై ప్రభావం ఉంటుందని కాబట్టి మళ్లీ కస్టడీకి ఇవ్వాలని ఈడీ న్యాయవాది కోరారు. ఈ వాదనల అనంతరం కేసు దర్యాప్తు పురోగతిని ఈడీ అధికారులు కోర్టుకు అందజేశారు. 60 రోజుల్లో కవిత అరెస్ట్‌పై త్వరలోనే చార్జిషీట్ సమర్పిస్తామని కోర్టుకు ఈడీ తెలిపింది. సాక్ష్యాలను తారుమారు చేస్తారని అరెస్ట్ చేసిన రోజునుంచి ఆరోపిస్తున్నారన్న విషయాన్ని మరోసారి కవిత లాయర్ కోర్టుకు వివరించారు. ఈడీ, సీబీఐ అధికారులు చెప్పినవే చెబుతూ చెబుతున్నారని.. కొత్త చెప్పిందేమీ లేదని కవిత లాయర్ న్యాయ మూర్తికి చెప్పారు. ఇలా ఇరువురి వాదనలు విన్న తర్వాత కవితను కస్టడీ ఇవ్వడం జరిగింది. కవిత తరఫున న్యాయవాది నితేష్ రానా వాదనలు వినిపించగా... ఈడీ తరఫున లాయర్ జోయబ్ హుస్సేన్ వినిపించారు. ఈడీ వాదనల అనంతరం ఈ కేసుపై విచారణను కోర్టు బుధవారం వాయిదా వేసింది.

# బీజేపీ హటావో అంబేద్కర్ బచావో

-యు పి ముఖ్య మంత్రి యోగి పై దేశ ద్రోహం కేసు పెట్టాలి
-వరంగల్ జిల్లా మహిళ ప్రధాన కార్యదర్శి గా సాధ రమ్యశ్రీ నియామకం
-మాలమహానాడు ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు డా పసుల రాంమూర్తి



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:** మాలమహానాడు ఆఫ్ ఇండియా ముఖ్య నాయకుల సమావేశం వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలం మార్కెండేయనగర్ లో జిల్లా మహిళ అధ్యక్షురాలు జెట్టి విజయలక్ష్మి అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంనకు ముఖ్య అతిది గా జాతీయ అధ్యక్షులు డా పసుల రాంమూర్తి హాజరు అయి ప్రశాంగిచ్చారు బీజేపీ హటావో అంబేద్కర్ బచావో నినాదం తో ముందు కెళ్లాలి అని పిలుపు నీచ్చారు దేశం లో బీజేపీ ఎస్ సి ఎస్ టీ బి సి ల పై పెద్దకుట్ర జరుగుతుంది అన్నారు యు పి ముఖ్య మంత్రి యోగి మళ్ళీ అధికారం లోకి వస్తే అంబేద్కర్ విగ్రహం లను స్మరకాలను తొలగిస్తామని చెప్పడం దుర్మార్గం అన్నారు యోగి పై దేశ ద్రోహం సుమోటగా తీసుకోని కేసు నమోదు చేయాలనీ డిమాండ్ చేశారు అంబేద్కర్ వాదుల్లారా బీజేపీ కుట్ర బయట పడింది బీజేపీ లో ఉన్న అంబేద్కర్ వాదులు ఇప్పటికి అయినా బీజేపీ ని వీడి బయటికి రావాలని కోరారు బీజేపీ అంబేద్కర్ పేరు లేకుండా చేయాలి అని చూస్తుంది అన్నారు బీజేపీ ని అన్ని రాజకీయ పార్టీలు వ్యతిరేకించాలి దళిత ప్రజలారా ఇకనైనా మేల్కొని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందాం అని కోరారు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మత రాజకీయం చేస్తున్న బీజేపీ పార్టీని అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కు ద్వారా తగిన బుద్ధి చెబుదాం అని పిలుపు నీచ్చారు వరంగల్ జిల్లా మహిళ ప్రధాన కార్యదర్శి గా సాదా రమ్యశ్రీ ని ఏకగ్రీవంగా ఎన్నుకొని జాతీయ అధ్యక్షులు డా పసుల రాంమూర్తి చేతుల మీదుగా నియామక పత్రం అందచేశారు ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు ఉసిల్ల కుమార్ బన్న కృష్ణ జిల్లా ఉపాధ్యక్షులు మన్నె కరుణాకర్ జిల్లా కార్యదర్శి కారు శ్రీపాల్ పోతారాజు మౌనిక నూనె విజయ తదితరులు పాల్గొన్నారు.

# అడుప మహేష్ ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:** గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ గ్రామానికి చెందిన అడుప మహేష్ ఇటీవల నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ వరంగల్ జిల్లా పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ (పిఆర్ఓ) నియమితులైన సందర్భంగా మంగళవారం 14వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ శాలువాతో సన్మానించి పెన్ను పెన్సిల్ బహుకరించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ సమాజంలో అవినీతి ఎక్కడ జరిగిన సహించేది లేదని అన్నారు. సన్మానించిన వారిలో మచ్చర్ల స్టాలిన్. ఎస్.కె ఆఫీజ్. ఎండి జావిద్. పురాణం రవి. పైసా మహేష్. ఈర్ల రాజేందర్. పాల్గొన్నారు.

# నిరుపేద ఆడపిల్ల పెళ్ళికి జనయేత్రీ ఫౌండేషన్ చేయూత



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** మిర్యాలగూడ పట్టణంలో కొలిమి పని చేసుకుంటూ తనవంతుగా సమాజసేవలో పాల్గొంటున్న ఈ రామకృష్ణ, తల్లి తండ్రి కోల్పోయిన తన మేనకోడలు పెళ్ళి భాద్యత తీసుకున్నారు తల్లి తండ్రి లేని అమ్మాయి పెళ్ళికి జనయేత్రీ ఫౌండేషన్ కుటుంబం అండగా ఉంటుందని జనయేత్రీ ఫౌండేషన్ సహాయం కోరగా జనయేత్రీ కుటుంబ సభ్యులు అందరూ తమకు తోచిన సహాయం ... ధన. వస్తూ రూపంలో అందించి పేదింటి అమ్మాయి పెళ్ళికి చేయూత ఇద్దాం అని డా.మునిర్ అహ్మద్ షరిఫ్ పిలుపు మేరకు సహృదయంతో స్పందించి స్వచ్ఛందంగా తమవంతు ఆర్థిక సహాయం అందించిన దాతలకి జనయేత్రీ ఫౌండేషన్ తరుపున పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం లో సుదర్శన్ రెడ్డి దయాకర్ రెడ్డి, అహ్మద్ , పోగుల సందీప్ అమీర్ అలీ కోటయ్య సార్ శ్రీనివాస్ రెడ్డి నాగయ్య. గౌరు శ్రీనివాస్ దైద కిరణ్ శాంతాబాయి టీచర్ చరన్ సాయి శ్రీను అఖిల్ ఫయ్యూం పాల్గొన్నారు

# వైభవంగా శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు

-ఆలయ వ్యవస్థాపకులు సిరబోయిన రాజు





**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:** శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా వరంగల్ నగరం 22వ డివిజన్ పరిధిలోని తోట మైదానంలోని శ్రీ హనుమాన్ సహిత నాగేంద్ర స్వామి ఆలయం లో హనుమాన్ జయంతి వేడుకలు ఆలయ వ్యవస్థాపకులు సిరబోయిన రాజు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, మాజీ కార్పొరేటర్లు యెలుగం శ్రీనివాస్, సత్యనారాయణ లీలావతి విచ్చేసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు సిరబోయిన రాజు మాట్లాడుతూ హనుమాన్ ఆలయంలో గత 20 సంవత్సరాలుగా శ్రీ హనుమాన్ జయంతి రోజున ఉదయం నుండి స్వామివారికి చందనంతో అభిషేకాలు, తమలపాకులు, వివిధ రకాల నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా ప్రతి సంవత్సరం మహా అన్నదాన కార్యక్రమాన్ని తనతోపాటు కొంతమంది దాతల సహాయంతో నిర్వహించబడుతుందని ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ ఫారెస్ట్ సారయ్య, ఓ ప్రభాకర్, గుండ, ప్రసాద్, గుండ శీను, తరుణ్ సాంబయ్య, గిరి, తోట మైదానం కమిటీ సభ్యులు, డివిజన్ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయం

-బలరాం నాయక్ ను భారీ మెజారిటీతో గెల్పించాలి
- మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు ...



**తరంగాలు/ పినపాక** మంగళవారం పినపాక నియోజకవర్గ మణుగూరు మండల కేంద్రంలో శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు మరియు మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి శ్రీ పోరిక బలరాం నాయక్ . ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు అటవీ శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొద్దెం వీరయ్య ,భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు ,నియోజకవర్గ నాయకులు తాళ్లూరి బ్రహ్మయ్య గారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు...

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు



**తరంగాలు /నడికుడ:** పరకాల నియోజకవర్గం నడికూడ మండలం ధర్మారం గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ తో పాటు 50 మంది బిఆర్ఎస్ నాయకులు నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ చేసిన మోసాలను భరించలేక పరకాల నియోజకవర్గం ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ అభివృద్ధికి కృషి చేస్తున్నాడని గ్రహించి బిజెపి, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కడియం కావ్యంను భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో గోల్కొండ సదానందం పిఎసిఎస్ చైర్మన్, నడికుడా మండల ప్రధాన కార్యదర్శి డా : మలహాల్ రావు, రాయపర్తి ఎంపీటీసీ పర్నెం శ్రీలత మల్లారెడ్డి, ధర్మారం గ్రామ కమిటీ అధ్యక్షుడు గడలరమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈర్ల చిన్ని, నడికుడ మండల సమన్వయ కమిటీ పెద్దబోయిన రవీందర్, చర్లపల్లి గ్రామ సర్పంచ్ చాడ తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు శనిగరపు వీరేషం, బొట్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు పూర్తిచేయాలి

-హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్




**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి** లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో అన్ని పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. హనుమకొండ జిల్లా పరకాల లో మారిన పోలింగ్ కేంద్రాలైన రాజిపేట అంబేద్కర్ భవన్లో ఏర్పాటు చేసిన 47,ఉర్దూ మీడియం పాఠశాలలోని 48,50 పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల తేదీన ఓటర్లు ఇబ్బందులు పడకుండా తాగునీరు,విద్యుత్, ర్యాంపు,తదితర సదుపాయాలను ఆర్డీవో నారాయణ,తహసీల్దార్ భాస్కర్ లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించిన సామగ్రిని కలెక్టర్ పరిశీలించారు. ఆర్డీవో ఛాంబర్లో ఆర్డీవో నారాయణ,తహసీల్దార్ భాస్కర్,ఇతర అధికారులతో సమావేశామయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఆర్డీవో కార్యాలయంలో ఈవిఎం లను భద్రపరిచేందుకు సిద్ధం చేసిన స్ట్రాంగ్ రూమ్ ను పరిశీలించారు. ఆర్డీవో కార్యాలయంలో ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదుల కోసం ఎలాంటి ఏర్పాట్లు చేశారనే వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పరకాల పురపాలక కమిషనర్ నర్సింగం,ఎంపీడీవో ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు పార్లమెంటు ఎస్సీ మోర్చా సమ్మేళనం



**తరంగాలు/పాలమూరు** పార్లమెంట్ ఎస్సీ మోర్చా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణ మరియు ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క్రాంతి కిరణ్ పాల్గొనడం జరిగింది ఇ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పార్లమెంట్ నియోజకవర్గ నాయకులకు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు శ్రీకాంత్ అడ్వకేట్ పాలమూరు జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు

## కమ్యూనిటీ కాంటాక్టు ప్రోగ్రాం నిర్వహించిన సీఐ బండారి కుమార్..



తరంగాలు ప్రతినిధి/వెంకటాపురం

మండల పరిధిలోని సీఐ కుమార్ ఆధ్వర్యంలో కొత్త గుంపు గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. రానున్న పార్లమెంటరీ ఎన్నికల నేపథ్యంలో గ్రామంలో తనిఖీలు నిర్వహించడం జరిగింది.ఎవరైనా అనుమానితులు కనిపిస్తే తక్షణమే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని సిఐ గ్రామస్తులకు సూచించారు. మావోయిస్టులకు ఎవరైనా సహకరించిన లేదా ఆశ్రయం ఇచ్చిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కె తిరుపతిరావు, సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ బల్వీందర్ సింగ్,సివిల్,సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## 35 లక్షలు విరాళం ఇచ్చిన ప్రభాస్ !



తరంగాలు-హైదరాబాద్,

తెలుగు చిత్ర పరిశ్రమలోని స్టార్ హీరోలలో రెబల్ స్టార్ ప్రభాస్ ఒకరు. రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం పలు ప్రాజెక్ట్‌లలో పని చేస్తున్నాడు. అయితే.. తాజాగా రెబల్ స్టార్ ప్రభాస్ గురించి ఆసక్తికరమైన వార్త వైరల్ గా మారింది. తెలుగు మూవీ డైరెక్టర్స్ అసోసియేషన్ కు పెద్ద విరాళాన్ని అందించాడట ప్రభాస్. తెలుగు ఫిల్మ్ డైరెక్టర్స్ అసోసియేషన్‌కు 35 లక్షల రూపాయల భారీ మొత్తాన్ని విరాళంగా ఇచ్చాడట ప్రభాస్. ఇదే విషయాన్ని దర్శకుడు మారుతీ ధృవీకరించారు. ప్రభాస్ గతంలో కూడా వివిధ సంఘాలకు విరాళాలు ఇవ్వడం ద్వారా తన మంచి మనసును చాటుకోవడంలో చురుగ్గా ఉన్నాడు. మే 4న దాసరి నారాయణరావు జయంతి సందర్భంగా ఈ ఏడాది టాలీవుడ్‌లో దర్శకుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు దర్శకనిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు. మే 4న హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో దర్శకుల దినోత్సవం జరగనుంది. ప్రముఖ నటీనటులు, దర్శకులు మరియు సాంకేతిక నిపుణులకు ఆహ్వానాలు పంపబడ్డాయి. అయితే.. ఈ తరుణంలోనే.. తెలుగు ఫిల్మ్ డైరెక్టర్స్ అసోసియేషన్‌కు 35 లక్షల రూపాయల భారీ మొత్తాన్ని విరాళంగా ఇచ్చాడట ప్రభాస్

## బహిరంగ సభను విజయవంతం చేయాలి...

**- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ**






తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట

హన్మకొండ జిల్లా మడికొండలో నేడు జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ పిలుపునిచ్చారు . మంగళవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు జరగబోయే బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, గ్రామపార్టి అధ్యక్షులు, మైనార్టీ సెల్ అధ్యక్షులు, మండల ఎస్సీ సెల్ నాయకులు, గ్రామ ఎస్సీ సెల్ నాయకులు, యూత్ కాంగ్రెస్ కమిటీ కిసాన్ సెల్ అధ్యక్షులు, మండల మహిళా కమిటీ అధ్యక్షురాలు, గ్రామీణ స్థాయిలో అధ్యక్షురాలు, ప్రతీ ఒక్కరూ హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట కౌన్సిలర్ సమ్మెట సుధీర్ గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ (ఇల్లంద గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు) మండల ఎస్సీసెల్ అధ్యక్షులు మల్లెపాక సమ్మయ్య, కీమా నాయక్, నాను నాయక్, మండల సీనియర్ నాయకులు గుంటి కుమార్, గడ్డం సమ్మయ్య, సమ్మెట రాంబాబు, మండల మైనార్టీ అధ్యక్షులు అక్బర్, మండల నాయకులు జక్కి గోపాల్, మరుపట్ల సాయిలు, గుగులోతు దేవేందర్, ఏలియా, ఎద్దు రాజు, నాంపల్లి శ్రీను, బూడిద శ్రీను, మైదం బుచ్చి మల్లు (రాజేశ్వర దేవస్థాన చైర్మన్), కుల్ల యాకాంతం, (యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి), జనగాం చంద్రమౌళి, బెజ్జం పాపారావు తదితరులు పాల్గొన్నారు...

# అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల పనుల నిర్వహణ పూర్తి బాధ్యత హెడ్ మాస్టర్ లదే

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా.**



తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి //

మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ లకు సంభందించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో కలెక్టర్ సమీక్ష సమావేశాన్నినిర్వహించారు. ఈ సమావేశం లో కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులకు అమ్మ ఆదర్శ పాఠశాల పనుల నిర్వహణ పై పూర్తి స్థాయిలో సమయం కేటాయించి, పాఠశాలలో నాణ్యమైన పనులు జరిగే విధంగా పర్యవేక్షణ చేయాలని తగు సూచనలు చేశారు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు సంబంధించిన పనులను, పాఠశాల స్థాయిలో నిర్వహించుటకు, పక్కా ప్రణాళికతో యుద్ధ ప్రాతిపదికన, పనులన్నింటినీ పారదర్శకంగా పూర్తి చేయాలని, మే 30 నాటికి ఈ పనులన్నీ పూర్తయ్యే విధంగా ప్రధానోపాధ్యాయులు, ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. ముఖ్యంగా పోలింగ్ స్టేషన్ లు ఉన్న పాఠశాలలలో ఈ పనులను వారం లో పూర్తి అయ్యేటట్టు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. కమిటీ లలో గల విలేజ్ ఆర్గనైజర్లు పూర్తి స్థాయిలో పాల్గొని పనులు సవ్యంగా జరిగేలా చూడాలని సూచించారు. కమిటీ సభ్యుల సహకారంతో పనులను ప్రారంభించేందుకు తగు చర్యలను తీసుకోవాలని సూచించారు ఈరోజు నుండి పాఠశాల లకు వేసవి సెలవులైనప్పటికిని పాఠశాలలో నాణ్యతతో కూడిన పనులు జరిగే విధంగా, ప్రధానోపాధ్యాయులు అందుబాటులో ఉండి పనులన్నీ పూర్తయ్యే విధంగా బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. పాఠశాల లలో విద్యార్థుల ఎన్రోల్మెంట్ ను పెంచే విధంగా లు కృషి చేయాలని సూచించారు మండల స్థాయిలో ఈ పనులను, మండల విద్యాధికారులు, మండల నోడల్ అధికారులు పర్యవేక్షణ చేసి, ఎప్పటికప్పుడు తగు రిపోర్టును జిల్లాకు పంపించవలసి ఉంటుందని తెలియజేశారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ శ్రీమతి విద్యా చందన గారు, జిల్లా విద్యాధికారి ఎంకటేశ్వర చారి గారు, జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారులు సతీష్ కుమార్, సైదులు , ఎంపీడీవోలు, ఎంఈఓ లు, ఏం ఎన్ వో లు, ప్రధానోపాధ్యాయులు, సి ఆర్ పి లు, ఎం ఐ ఎస్ లు, తదితరులు పాల్గొన్నారు.

# ఆ సంపూర్తిగా అంగన్వాడి భవన నిర్మాణం పట్టించుకోని జిల్లా అధికారలు

**-అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన అంగన్వాడి భవనం.**
**-2013 నిలిచిపోయిన నిర్మాణం**
**-పట్టించుకోని ఐసీడీఎస్,మండల జిల్లా అధికారులు.**









తరంగాలు //బోనకల్//

బోనకల్ మండల పరిధి లోని చిన్నబీరవల్లి గ్రామపంచాయతీలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణంలో అంగన్వాడీ కేంద్రం-2ను గత 10 సంవత్సరాల క్రితం నిర్మాణం చేపట్టి గుత్తేదారు అసంపూర్తిగా వదిలేశారు.ప్రభుత్వ యొక్క లక్ష్యం కేజీ టు పీజీ విద్యలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలు కూడా ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉండాలని బృహత్తరమైన కార్యక్రమం జరిగినప్పటికీ అది నీరుగారి పోతుంది.నేటికీ అది ప్రారంభం కాకుండానే శిథిలావస్థకు చేరే విధంగా ఉంది ఇప్పటివరకు దీనిని ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం చేయడం వల్ల అంగన్వాడి కేంద్రం అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా నిలిచింది ఇప్పటికైనా అసంపూర్తిగా ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసి ప్రజలకు,చిన్నారి పిల్లలకు అందుబాటులోకి తీసుకురాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. పంచాయతీరాజ్ ఏఈ వివరణ: గతంలో ఏం జరిగిందో తనకు తెలియదనీ,ప్రస్తుతం అ అంగన్వాడి కేంద్రంనకు 5 లక్షల రూపాయలకు ఎస్టిమేషన్ వేసి పంపించాము మంజూరు రాగానే పనులు పూర్తి చేస్తామని పోలీస్ నిఘా న్యూస్ కు వివరణ ఇచ్చారు సిడిపిఓ వివరణ:గతంలో వచ్చిన నిధులు సరిపోక నిర్మాణ పనులు ఆపిన గత కాంట్రాక్టర్ తిరిగి రీ ఎస్టిమేట్ మేట్ వేసి 5 లక్షల రూపాయలు మంజూరు కొరకు పంపినట్లు తెలిపారు అవి మంజూరు కాగానే పనులు ప్రారంభిస్తారని తెలిపారు.

# ఈ నెల 25 నుండి ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ

**-జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ సిక్తా పట్నాయక్**





తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

హనుమకొండ జిల్లా పరిధిలోని ఓటర్లకు ఓటరు సమాచార స్లిప్పుల(వీఐఎస్) పంపిణీని ఈ నెల 25 నుండి మే 8వ తేదీ వరకు పూర్తి చేయనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో కేంద్ర ఎన్నికల సంఘం అనుమతి పొందిన హనుమకొండ రెవెన్యూ జిల్లా పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల పోలింగ్ కేంద్రాలలో జరిగిన మార్పుల వివరాల జాబితాను గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు వాటి ప్రతులను అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ఓటరు సమాచార స్లిప్పు ప్రతి ఓటరు కు చేరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఓటరు సమాచార స్లిప్పులను ఓటర్లకు బీఎల్వోల ద్వారా అందేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఓటరు సమాచార స్లిప్పులను అందించే ప్రక్రియ పై ఆర్డీవోలు స్థానిక తహసీల్దార్ల ద్వారా శిక్షణ అందించాలన్నారు.అదేవిధంగా మారిన పోలింగ్ కేంద్రాల వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులు సంబంధిత పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటర్లకు తెలియజేయాలని కోరారు.పోస్టల్ బ్యాలెట్ కోసం ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.వరంగల్ పశ్చిమ, పరకాల ఆర్డీవో కార్యాలయాల్లో పోస్టల్ బ్యాలెట్ కోసం ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద సౌకర్యాలు కల్పించాలన్నారు. వరంగల్ పశ్చిమ,పరకాల నియోజకవర్గాల పరిధిలోని అన్నీ పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి,హనుమకొండ,పరకాల ఆర్డీవోలు వెంకటేష్, నారాయణ,పౌర సరఫరాల శాఖ విజిలెన్స్ విభాగం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఉమారాణి,ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ప్రసాదరావు,నాయబ్ తహసిల్దార్ రామకృష్ణ,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇ.వి. శ్రీనివాస్ రావు, రావు అమరేందర్ రెడ్డి, శ్యాంసుందర్,మణి,ఎండి నేహాల్, రజినీకాంత్,కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# జన జాతర సభను విజయవంతం చేయండి

**-జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అల్వాల కార్తీకట**

తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం 9 వ డివిజన్ల లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అల్వాల కార్తీక్ మాట్లాడుతూ నేడు జరగబోయే జన జాతర సభను విజయవంతం చేయాలని తొమ్మిదో డివిజన్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సీఎం రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయవలసిందిగా పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సాంబరాజు రాజ్ కుమార్,అల్వాల కార్తీక్,మహ్మద్ జాఫర్,భీమ వినయ్ కుమార్,మార్త వరుణ్ బాబు,మమ్మద్ కుర్షిత్ పాషా,అల్లం మున్ని,ముద్దు ప్రేమ్, మహేశ్వరం శేఖర్ తదితరులు డివిజన్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# బలరాం నాయక్‌కి మావోయిస్టులు సహకరించాలి

**-తుమ్మల నాగేశ్వరరావు సంచలన వ్యాఖ్యలు**



తరంగాలు-భద్రాచలం,
మహబూబాద్ పార్లమెంటు నుంచి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ కి మావోయిస్టులు కూడా సహకరించి గెలిపించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరావు సంచల కామెంట్ చేశారు. భద్రాచలంలో కాంగ్రెస్ విజయాన్ని కాంక్షిస్తూ కార్యకర్తల సమావేశంలో తుమ్మల మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం ఉన్నప్పటికీ భద్రాచలంలో అనేక అభివృద్ధి పనులు చేశామని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో మావోయిస్టులు చంపుతామని బెదిరించినప్పటికీ అభివృద్ధి పనులు చేశామని తుమ్మల నాగేశ్వర చెప్పారు. ప్రాణాలకు లెక్క చేయకుండా పరిపాలన అందించామన్నారు. ఎప్పుడూ కూడా అభివృద్ధిని ఆపలేదని పేర్కొన్నారు. భద్రాచలంలో కమ్యూనిస్టులు గెలుపొందిన సమయంలో కూడా అభివృద్ధిని ఆపకుండా చేశామన్నారు. ప్రజల కోసం పాటుపడే కాంగ్రెస్ పార్టీని గెలిపించేది కోసం మావోయిస్టు బలరాం నాయక్ కి మద్దతు ఇవ్వాలని తుమ్మల నాగేశ్వర కోరారు. గతంలో మంత్రిగా పనిచేసిన సమయంలో ఎన్నో మార్లు మావోయిస్టు ఏజెన్సీ ప్రాంతంలో పర్యటించవద్దని హెచ్చరించారు. పర్యటిస్తే చంపుతామని బెదిరించారు. ఇవాళ చస్తే రేపటి ప్రజల కోసం సేవ చేస్తూ చనిపోతే అంతకంటే సంతోషం మరొకటి లేదని, మేము వాగుల్లో వంకల్లో జీపులు వేసుకొని తిరిగామని అప్పుడు మా కోసం అమర్చిన మందు పాత్ర కూడా పేలలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. నిక్కచ్చిగా నిస్వార్థంగా పనిచేస్తే మందు పాతరలు కూడా పేలవని అన్నారు. ఆయన ప్రజల కోసం పనిచేస్తున్నాడని కాబట్టి మా మందు పాత్రలు కూడా పేలడం లేదని ఆరోజు మావోయిస్టులు ప్రకటించారు. మీరు అడవుల్లో ఎవరికోసం అయితే ఉద్యమాలు చేస్తున్నారో ప్రాణాలు పరంగా పెట్టి గిరిజనులు అభివృద్ధి కోసం మీరు ఉద్యమాలు చేస్తున్నారని కాబట్టి ఆ గిరిజన అభివృద్ధి కోసం పని చేసే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని మీరు కూడా మాకు మద్దతు ఇవ్వాలని మంత్రి తుమ్మల నాగేశ్వరావు మావోయిస్టు విజ్ఞప్తి చేశారు.

# మానేరు వాగుపై వంతెన నిర్మాణంలో లోపాలు

**-ఈదురుగాలులకే కూలిన వంతెన**
**-అర్థరాత్రి కూలడంతో తప్పిన ముప్పు**



తరంగాలు -పెద్దపల్లి,
పెద్దపల్లి జిల్లాలో మానేరు వాగుపై నిర్మాణంలోని వంతెన కూలిపోయింది. ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామం వద్ద నిర్మిస్తున్న బ్రిడ్జ్ సోమవారం అర్ధరాత్రి ఒక్కసారిగా కూలిపోయింది. అయితే, ఈదురు గాలుల బీభత్సానికే వంతెన కుప్పకూలినట్లు స్థానికులు చెబుతున్నారు. కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షానికి బ్రిడ్జ పిల్లర్లు కుంగిపోయాయి. దీనికి తోడు రాత్రి ఈదురు గాలుల ప్రభావంతో బ్రిడ్జిపై ఉన్న గైడర్లు కింద పడిపోయాయి. నాసిరకమైన పనులు జరుగుతుండటంతోనే బ్రిడ్జ్ కూలిపోయిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పెద్దపల్లి జిల్లా ఓడేడు నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లా గర్మిళ్లపల్లి మధ్య దూరం తగ్గించేందుకు వాగుపై ఈ వంతెన నిర్మిస్తున్నారు. 2016లో ఆగస్టులో రూ.49 కోట్లతో వంతెన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పనులు ప్రారంభం కాగా.. మధ్యలో గుత్తేదారులు మారడం, నిధుల లేకపోవడం వంటి కారణాలతో బ్రిడ్జ నిర్మాణం ఆలస్యమవుతూ వస్తోంది. ఈ క్రమంలో తొమ్మిదేళ్లు గడిచినా బ్రిడ్జ నిర్మాణం ఇంకా పూర్తి కాలేదు. ఇప్పటివరకూ 50 శాతం పనులు మాత్రమే పూర్తయ్యాయి. ప్రస్తుతం అక్కడ ఏర్పాటు చేసిన తాత్కాలిక మార్గంలో స్థానికులు రాకపోకలు సాగిస్తున్నారు. అర్ధరాత్రి సమయంలో వంతెన కూలడంతో పెను ప్రమాదం తప్పింది. వంతెన కూలడాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు అక్కడికి చేరుకుని ఆ వైపు రాకపోకలు నియంత్రించారు. పగటివేళ వంతెన కూలుంటే ప్రాణ నష్టం జరిగి ఉండేదని స్థానికులు అంటున్నారు. ఈ క్రమంలో వంతెన నాణ్యతపై విమర్శలు వస్తున్నాయి. పిల్లర్లు, గట్టర్లకు మధ్య బ్యాలెన్సింగ్ కోసం పెట్టిన చెక్కలు చెదలు పట్టడంతో గట్టర్లు ఓ వైపు వంగినట్లు తెలుస్తోంది. చాలా రోజులుగా నిర్మాణ పనులు చేపట్టకపోవడం వల్ల బ్యాలెన్స్ తప్పి వంతెన కూలింది.

## ఆధునిక టెక్నాలజీని వినియోగించుకుని మెరుగైన విద్యను పొందాలి.

**-కొత్తూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శేషమ్మ..**

తరంగాలు ప్రతినిధి/రాయపర్తి
రాయపర్తి మండలం కొత్తూరు ప్రాథమిక పాఠశాలలో క్వాంటల్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్, సెంటర్ ఫర్ వరల్డ్ సాలిడాటరీ సహకారంతో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ ఆధునిక సాంకేతిక టీవీని ప్రాథమిక పాఠశాల కొత్తూరు ప్రధానోపాధ్యాయురాలు శేషమ్మ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యలో వస్తున్న సాంకేతిక మార్పులను అందిపుచ్చుకొని పిల్లలకు మెరుగైన విద్యను అందించాలనే ప్రయత్నంలో భాగంగా దాతల సహకారంతో టీవీని ప్రారంభించడం జరిగింది అన్నారు. ఈ గ్రామంలోని విద్యార్థులు ఈ ఆధునిక సాంకేతిక పరికరాలను వినియోగించుకుని మెరుగైన విద్యను పొంది భవిష్యత్తులో మంచి విద్యార్థులుగా ఎదగాలని కోరారు. మంగళవారం జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్ పని విధానాన్ని ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు వివరించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఉపాధ్యాయులను అభినందించారు. వచ్చే సంవత్సరం గ్రామంలోని పిల్లలందరూ మన పాఠశాలకు వచ్చేవిధంగా ప్రయత్నం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సింగరాచారి, మోహన్ రావు, శ్రీనివాస్, వెంకటేశ్వర్ రావు ,స్వాతి సురేఖ మరియు తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## 100 రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం మీద తీవ్ర వ్యతిరేకత

**-6 గ్యారంటీల్లో హామీల అమలులో విఫలమైంది**
**-అర్హులైన రైతులందరికీ రైతు బంధు ఎక్కడ?**
**-ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి విమర్శలు**




తరంగాలు-,హైదరాబాద్
100 రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం మీద తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని, డిసెంబర్ 9 తేదీన 6 గ్యారంటీల్లో 13 హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి. ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు రైతు బంధు ఆపిన ఘనులు వీళ్ళే అని ఆయన అన్నారు. రుణమాఫీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. అర్హులైన రైతులందరికీ రైతు బంధు వచ్చిందని నిరూపిస్తే.. మా ఎంపీ అభ్యర్థిని ఎన్నికల బరి నుంచి తప్పిస్తా అని జగదీష్ రెడ్డి అన్నారు. జిల్లా నుంచి ఇద్దరు మంత్రులు ఉంది.. 2 లక్షల ఎకరాలు ఎండినందుక ఓటు వేయాలా..? అని ఆయన ప్రశ్నించారు. మిల్లర్ల నుంచి డబ్బులు వసూలు చేయటంతోనే.. తక్కువ ధరకు ధాన్యం అమ్మల్సిన దుస్థితి అని, ఫ్లోరైడ్ పీడిత జిల్లాను ధాన్యాగారం గా మార్చిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. నాగార్జునసాగర్ డ్యాం మీదకు వెళ్లే ధైర్యం ఉందా అని జగదీష్ రెడ్డి వ్యాఖ్యానించారు. టెయిల్ పాండ్ నుంచి నీరు పోతుంటే ఇద్దరు మంత్రులకు సోయి లేదని, ఇరిగేషన్ మంత్రికి.. సెక్రటరీ కేంద్రానికి లేఖ రాసింది నిజం కాదా.? అని ఆయన మండిపడ్డారు. కేసీఆర్‌కు మాత్రమే ఓటు అడిగే హక్కు ఉంది. పదవుల కోసం నోరు ముసుకున్న నాయకులు కాంగ్రెస్ వాళ్లు. కాంగ్రెస్ వాళ్లను తన్ని తరిమేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. సాగర్ నీళ్లను దోచుకు పోతుంటే మంత్రులు టైంపాస్ చేస్తున్నారని విమర్శించారు. సాగర్ డ్యామ్ మీదకు పోయే దమ్ము వీళ్లకు లేదు. రేపు సీఎం రేవంత్ రెడ్డి జిల్లాకు వచ్చి వీటి అన్నిటిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు

## బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

**- అమ్రాబాద్ గ్రామంలో మైనార్టీ నాయకులు ఎతీం పార్టీ వైఖరి మరియు విధి విధానాలు నచ్చక బిఆర్ఎస్ పార్టీకి 15 మంది పార్టీకి రాజీనామా చేసి..**



తరంగాలు-అచ్చంపేట
అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది రాబోయే పార్లమెంటు ఎలక్షన్లో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి ని అత్యధిక మెజార్టీతో గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని కేంద్రంలోని ఇండియా కూటమిని భావి భారత ప్రధాని రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా పని చేస్తామని వారు పేర్కొనడం జరిగింది.. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు దామోదర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు

## రైతులను నమ్మించి మోసం చేశారు

**-మండిపడ్డ బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి వినోద్**



తరంగాలు-కరీంనగర్,
కాంగ్రెస్ పార్టీ పాలనపై కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ ఫైర్ అయ్యారు. మార్పు తెస్తాం.. అందరిని ఉద్ధరిస్తాం.. రైతు రాజ్యం తెస్తాం..రైతుల బాధలు తీరుస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు వట్టి నీటిమూటలుగా మారిపోతున్నాయని అన్నారు. మంగళవారం కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం ముంజంపల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మద్దతు ధరకు ధాన్యం కొనడంతో పాటు క్వింటాలుకు రూ.500ల బోనస్ ఇస్తామన్నారు. బోనస్ పైసలు దేవుడెరుగు ఉన్న ధాన్యమే కొంటలేరని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో గోనె సంచులు అందుబాటులో లేవని, ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. డిసెంబర్ 9న రైతు రుణమాఫీ చేస్తామని ఇప్పుడు ఆగస్టు 15లోగా చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి దేవుళ్ల మీద ఒట్లు వేస్తున్నారని విమర్శించారు. యాసంగి పంటలకు సాగునీళ్లు ఇవ్వకపోవడంతో పంటలు ఎండి కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్ళకు వేగవంతంగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి.రామకృష్ణా రావు, జెడ్పీటీసీ శేఖర్ గౌడ్, తదితరులు ఉన్నారు

## దేశ వ్యాప్తంగా మండిపోతున్న ఎండలు

**-ఉదయం నుంచే భగభగమండిపోతున్న భానుడు**
**-ఎనిమిది రోజుల పాటు వేడి తరంగాలు ఉండే అవకాశం**
**-భారత వాతావరణ శాఖ పలు హెచ్చరికలు జారీ**



తరంగాలు-న్యూఢిల్లీ
దేశ వ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి. బయటకు రావాలంటేనే ప్రజలు హడలెత్తిపోతున్నారు. ఉదయం నుంచే భానుడు భగభగమండిపోతున్నాడు. ఈ నేపథ్యంలో భారత వాతావరణ శాఖ తాజాగా మరికొన్ని హెచ్చరికలు జారీ చేసింది. రాబోయే ఐదు రోజుల్లో దేశ వ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో ఎండతో పాటు వేడి గాలులు వీస్తాయని తెలిపింది. ప్రధానంగా పశ్చిమ బెంగాల్, ఒడిశా, జార?ండ్, బీహార్‌లోని పలు ప్రాంతాల్లో వేడి పరిస్థితులు కొనసాగుతాయని వెల్లడించింది. ఇక గాలిలో అధిక తేమ కారణంగా కోస్తా ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు, పుదుచ్చేరి, కర్నాటక, గోవా, కేరళ, పశ్చిమ బెంగాల్, బీహార్‌లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని సూచించింది. ఏప్రిల్ 23 తేదీలో తూర్పు మధ్యప్రదేశ్‌లో రాత్రి ఉష్ణోగ్రత చాలా ఎక్కువగా ఉంటుందని వెల్లడించింది. అయితే రాత్రి పూట ఉష్ణోగ్రత ప్రమాదకరమని.. శరీరం చల్లబడేందుకు అవకాశం తక్కువగా ఉంటుందని తెలిపింది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఎనిమిది రోజుల పాటు వేడి తరంగాలు ఉండే అవకాశం ఉందని ఐఎండీ చెప్పింది. సాధారణంగా నాలుగు నుంచి ఎనిమిది రోజులతో పోలిస్తే మొత్తం ఏప్రిల్-జూన్ కాలంలో 10 నుంచి 20 రోజుల పాటు వేడిగాలులు వీచే అవకాశం ఉందని అంచనా వేసింది. గరిష్ట ఉష్ణోగ్రత సాధారణం కంటే 6.4 డిగ్రీల సెల్సియస్ ఎక్కువగా ఉన్నప్పుడు తీవ్రమైన వేడి తరంగాలు ఏర్పడతాయి. ఈ నేపథ్యంలో మధ్యప్రదేశ్, గుజరాత్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, మధ్య మహారాష్ట్ర, విదర్భ, మరఠ్వాడా, బీహార్, జార?ండ్‌లలో ఎక్కువ వేడి తరంగాలు వీచే అవకాశం ఉందని అంచనా వేసింది. దీంతో పాటు రానున్న మూడు రోజుల్లో దేశ రాజధాని ఢిల్లీలో గరిష్ట ఉష్ణోగ్రత 40 డిగ్రీల సెల్సియస్‌కు చేరుకుంటుందని ఐఎండీ పేర్కొంది.

# కాంగ్రెస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

**-మార్నింగ్ వాకర్స్‌ను కలిసి బలరామ్ ప్రచారం**



**తరంగాలు-భద్రాచలం**
మానుకోట కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మార్నింగ్ వాక్ లో ప్రచారం చేపట్టారు. మంగళవారం ఉదయం భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మార్నింగ్ వాక్ చేస్తూ ప్రచారం చేసారు. మార్నింగ్ వాకర్స్ తో సమావేశమైన బలరాం నాయక్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆయనతో పాటు మాజీ గ్రంథాలయ చైర్మన్ బోగాల శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ నాయకులు తోటకూర రవి శంకర్,పట్టణ అధ్యక్షులు పరిమి శ్రీనివాస్,డోర్నకల్ నియోజకవర్గ పార్లమెంట్ ఎన్నికల కోఆర్డినేటర్ జూలకంటి సీతారాం రెడ్డి, బొలిషెట్టి రంగారావు,రాసమల్ల రాము,ఎస్ కె అలీ పాషా, సిద్ది గణెలిష్,బస్వ రాజు తదితరులు పాల్గొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మోడీ, కెసిఆర్ మధ్య చీకటి ఒప్పందం ఉందని విమర్శించారు. బిఆర్ఎస్ కుట్రపూరిత రాజకీయాలను తిప్పికొట్టాలని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కెసిఆర్‌కు మాదిరిగానే పార్లమెంట్ ఎన్నికల్లో మోడీని తిరస్కరించాలని పిలుపునిచ్చారు. బిజెపి మతాలు, భాషల మధ్య చిచ్చుపెట్టి నీచ రాజకీయాలు చేస్తోందని దుయ్యబట్టారు. రాముడి పేరుతో ఎంతకాలం రాజకీయాలు చేస్తారని విమర్శించారు. కెసిఆర్ అవినీతి, ధరిణితో కొల్లగొట్టిన భూములపై విచారణ కోసం బిజెపి నేతలు ఎందుకు సిబిఐని తీసుకుని రాలేదని నిలదీశారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానన్న నరేంద్ర మోడీ నల్ల చట్టాలు తెచ్చి అదానీ, అంబానీలకు తాకట్టు పెట్టారని విమర్శించారు. స్విస్ బ్యాంకులో దాచిన రూ.లక్షల కోట్ల నల్ల ధనాన్ని తెచ్చి జన్‌ధన్ ఖతాల్లో వేస్తానని విస్మరించారని, ఏడాదికి కోటి ఉద్యోగాలు ఏమయ్యాయని అన్నారు. మోడీకి ఓట్లు ఎందుకు వేయాలని అన్నారు. మతం, దేవుడు పేరుతో రాజకీలు చేసే బిజెపిని పొలిమేరల వరకు తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ ప్రాంత అభివృద్ధి బాధ్యత తనపై ఉందని అన్నారు. ఎన్నికలు ముగియగానే అర్హులైన ప్రతి కుటుంబానికి తెల్ల రేషన్ కార్డులు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఆరు గ్యారంటీలతో ఈ ప్రాంతలో ఎంతోమంది పేదలు ప్రయోజనం పొందుతున్నారని చెప్పారు. తాము ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాల రద్దుకు కుట్ర జరుగుతోందని అన్నారు. ఆరు గ్యారంటీ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ మద్దతు భారతీయ జనతా పార్టీకే

**- మందకృష్ణ మాదిగ**



**తరంగాలు-కల్వకుర్తి**
ఈరోజు కల్వకుర్తి వేదికగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ గారు ముఖ్యఅతిథిగా హాజరై భారతీయ జనతా పార్టీ అభ్యర్థి అయిన పోతుగంటి భరత్ ప్రసాద్ ను గెలిపిస్తే ఎస్సీ వర్గీకరణ అంశం నెరవేరుతుందని , పూర్తిస్థాయి మద్దతు భారతీయ జనతా పార్టీకి ఇచ్చి నరేంద్ర మోడీ ద్వారా మాదిగలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతుగంటి రాములు ఎంపీ , భారతీయ జనతా పార్టీ ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ , ఎమ్మార్పీఎస్ అనుబంధ శాఖల సభ్యులు , బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పార్లమెంట్ అభ్యర్థి వంశీచంధ్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపిస్తామన్న తండావాసులు



**తరంగాలు-బాలనగర్**
చెన్నాగులగడ్డ తండాలో శ్రీ హనుమాన్ దేవాలయ పున:ప్రతిష్ట లో పాల్గొన్న శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి. బాలానగర్ మండలంలోని చెన్నాగుల గడ్డ తండాలో నిర్వహించిన శ్రీ హనుమాన్ దేవాలయ పున:ప్రతిష్ట కార్యక్రమానికి నేడు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు...

## అదుపుతప్పి చెట్టును ఢీకొన్న బైక్ -బలమైన గాయాలతో వ్యక్తి మృతి




**తరంగాలు-పెద్దపల్లి,**
పెద్దపల్లి జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. బైక్ అదుపు తప్పి చెట్టును ఢీ కొనడంతో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ విషాదకర సంఘటన ఇప్పలపల్లి శివారులో చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో కాల్వ శ్రీరాంపూర్ మండలం మల్యాల గ్రామ పరిధిలోని జగ్గయ్యపల్లెకు చెందిన ఉప్పుల దేవేందర్(33)ద్విచక్ర వాహనం పై నుంచి పడి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దేవేందర్ సోమవారం రాత్రి కాల్వ శ్రీరాంపూర్‌కి వెళ్లి స్వగ్రామమైన మల్యాల గ్రామ పరిధిలోని జగ్గయ్య పల్లెకు వస్తుండగా ఇప్పలపల్లి శివారులో ద్విచక్ర వాహనం అదుపుతప్పి చెట్టును ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఓంకార్ యాదవ్ తెలిపారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కాగా, మృతునికి భార్య జ్యోతి, కుమారుడు యశ్వంత్ ఉన్నారు. దేవేందర్ మృతితో బంధువుల రోదనలు మిన్నంటాయి.

## గ్రామ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న ఎంపీటీసీ... బెజం సాయి



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ దిలావర్ పూర్ గ్రామం యువకులు ఎండాకాలంలో క్రికెట్ ఆడుకుంటాము అని అడగగానే క్షణం ఆలోచించకుండా వారి కోరిక మేరకు క్రికెట్ కిట్టును నా సొంత డబ్బులతో కొనిచ్చి అందజేసి వారితో క్రికెట్ ఆడుతున్న మీ బెజం సాయి ఎంపీటీసీల ఫోరం నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి. ఇట్టి కార్యక్రమంలో మేడం మహేష్, పోలేని మధు,లోకేష్, బబూ,క్రాంతి,సందీప్, పవన్,సాత్విక్ తదితరులు పాల్గొన్నారులి

# ఏ పార్టీకి ఓటు వేయాలో మీ ఇష్టం

**-ఓటు మాత్రం ఖచ్చితంగా వేయండి**
**-ప్రజాస్వామ్య బలోపేతానికి పార్టీలు కృషి చేయాలి**
**-మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య**



**తరంగాలు-న్యూఢిల్లీ,**
ఏ పార్టీకి ఓటు వేయాలనుకుంటే ఆ పార్టీకి ఓటు వేయండి...కానీ ప్రజలంతా ఓటింగ్‌లో తప్పకుండా పాల్గొనండి అంటూ మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కోరారు. ఓటు అన్నది మన హక్కు అని, అది ప్రజాస్వామ్యాన్ని నిలుపుతుందని అన్నారు. అన్ని రాజకీయపార్టీలు ప్రజాస్వామ్య బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. అలాగే ఓటర్లు తమ ఓటర్ స్లిప్ వేరిఫై చేసుకోవాలని, ఓటు ఉందా లేదా అన్ని సిరచూసుకోవాలన్నారు. వెంకయ్యనాయుడు నివాసంలో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మవిభూషణ్ స్వీకరించిన వెంకయ్య నాయుడును ఢిల్లీలోని తెలుగు సంఘాలు, ప్రముఖులు, జర్నలిస్టులు అభినందించారు. అనంతరం వెంకయ్య మాట్లాడుతూ... తాను చేసిన సేవలను గుర్తించి కేంద్రం పద్మ విభూషణ్ ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఉపరాష్ట్రపతిగా పనిచేసిన తరువాత మళ్ళీ రాజకీయాల్లోకి రావడం మంచిది కాదని భవించా.. అందుకే రాలేదని తెలిపారు. ఇకపై ప్రజలతో ఉంటా అని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలను, ఇతర అంశాలను నిన్న కూడా ప్రధానితో చర్చించినట్లు చెప్పారు. ఇకపై పార్టీ రాజకీయాల్లోకి వెళ్ళనని తేల్చిచెప్పేశారు. సాధారణ రాజకీయాల గురించి స్పందిస్తూ ఉంటానని తెలిపారు. వచ్చే రోజుల్లో మరింత ఉత్సాహంగా పనిచేస్తానన్నారు. కళాశాలలు, యూనివర్సిటీలు, ఐఐఎం అనేక సంస్థల కార్యక్రమాల్లో పాల్గొంటానన్నారు. ప్రజా జీవితంలో ప్రతిఒక్కరు యాక్టివ్ గా ఉండాలని.. ఎవరి పని వారు సక్రమంగా చేయడమే దేశ భక్తి అని చెప్పుకొచ్చారు. నేతలు పార్టీలు మారడం ట్రెండ్‌గా మారిందని.. ఇది డిస్టబ్రింగ్ ట్రెండ్ అని వ్యాఖ్యలు చేశారు. పదవికి రాజీనామా చేసి ఏ పార్టీలో అయినా చేరొచ్చన్నారు. పదవులకు రాజీనామా చేయకుండా పార్టీలు మారి నేతలను విమర్శించడం సరికాదన్నారు. యాంటీ డిఫెక్షన్ లా ను బలోపేతం చేయాలని తెలిపారు. రాజకీయపార్టీలు ఏం చేయగలుగుతారో అవే మేనిఫెస్టోలో హామీలుగా ఇవ్వాలని సూచించారు. చెట్లకు డబ్బులు కాయవనేది వాస్తవమన్నారు. తాను ఉచితాలకు వ్యతిరేకమన్నారు. విద్య, ఆరోగ్యం ఉచితంగా ఇవ్వాలని.. ప్రజలు కూడా ఉచితాలను ప్రశ్నించాలని అన్నారు. అసభ్యంగా మాట్లాడేవారు, అవినీతి పరులను ప్రజలు తిరస్కరించాలని కోరారు. పార్టీకి నేనిచ్చే స్థానం నా జీవితంలో మారదు. ఆర్టికల్ 370 రద్దు నేను రాజ్యసభ చైర్మన్‌గా ఉన్నప్పుడు ఆమోదం పొందడం జీవితంలో గొప్ప అంశం. లోక్‌సభలో మెజారిటీ ఉన్నా మొదట రాజ్యసభలో ప్రవేశపెట్టారు. సభను వాయిదా వేయకుండా నడిపించా. శాంతియుతంగా చర్చల ద్వారా ప్రజాస్వామ్యయుతంగా ఆర్టికల్ 370 రద్దు బిల్లు ఆమోదం పొందింది. రాజకీయ పార్టీలు వారి సభ్యులను పార్లమెంట్ ప్రొసీడింగ్స్ సరిగా జరిగేలా ట్రెయిన్ చెయ్యాలి. దేశం రోజు రోజుకు ముందుకు వెళ్తుంది. ప్రపంచం భారత్ వైపు చూస్తోంది.

## సీఎం రేవంత్ రెడ్డి సభకు ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొఫెసర్ కోదండరాం

**తరంగాలు-వనపర్తి**



తెలంగాణ జన సమితి పార్టీ పార్లమెంట్ ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతిస్తుందని ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండేటటువంటి వ్యక్తి గెలుపు ఓటములను పక్కనపెట్టి గత 30 సంవత్సరాలుగా నాగర్ కర్నూల్ పార్లమెంటు ప్రజలకు అందుబాటులో ఉంటున్నటువంటి వ్యక్తి మలురదని జనం నుంచి వచ్చినటువంటి నాయకుడు మల్లు రవి కాబట్టి భారీ మెజారిటీతో మల్లు రవి గెలిపించాలని బిఆర్ఎస్కు గని బిజెపి గాని ఓటు వేస్తే వృధాపాలైతుందని పేదల బతుకులు మారాలన్న కాంగ్రెస్ పార్టీ రావాలని అసెంబ్లీ ఎన్నికల్లో 6 గ్యారంటీ అమల్లో ఐదు గ్యారంటీలు ఇప్పటికే నిలబెట్టుకున్నటువంటి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం కాబట్టి కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మతం ముసుగులో బిజెపి పార్టీ ఓట్లు వేయించుకోవాలని ప్రయత్నిస్తుందని గత పది సంవత్సరాలుగా అధికార పార్టీలో ఉండి ఎంపీగా ఉండి ఏమీ అభివృద్ధి చేయలేనటువంటి రాములు వారి కుమారుడు భరత్ రాజకీయ అవగాహన లేని వ్యక్తులని కెసిఆర్ ఆళ్ల దగ్గర దళితుల యొక్క ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెట్టాడని ఇటువంటి వారికి ఓటు వేయడం వల్ల ఒరిగేదేమీ లేదని తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు నెరవేరాలంటే కాంగ్రెస్ పార్టీకి గెలిపించాలని లక్ష మెజారిటీతో మల్లురవిని గెలిపించాలని కోదండరాం సార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు నాగర్కర్నూల్ జిల్లా ఇన్చార్జ్ శ్యాంప్రసాద్ రెడ్డి పెద్దమందడి మండల్ ప్రెసిడెంట్ కుప్పిరెడ్డి సాయికుమార్ రెడ్డి గ వనపర్తి జిల్లా అధ్యక్షుడు ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు...

## దేశంలో అన్ని వర్గాల ప్రజల మద్దతు మోడీకే

**-చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి**

**తరంగాలు-, హైదరాబాద్**



శోభా యాత్రలతో భారతదేశంలో సంస్కృతీ, సాంప్రదాయాలు పెంపొందడంతో పాటూ దేశ భక్తి కూడా పెరుగుతుందని చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శంషాబాద్ లో నిర్వహించిన శోభాయాత్రలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ..చేవెళ్ల ప్రజలకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. యువతలో భక్తి భావం పెరగడం దేశ ఐక్యతకు చిహ్నమన్నారు. 15 ఏళ్లుగా శంషాబాద్ లో శోభాయాత్ర నిర్వహిస్తున్న స్థానిక యువకులను కొండా విశ్వేశ్వర్ రెడ్డి అభినందించారు. అయితే, ఓ వైపు యువకుల్లో భక్తి భావం పెరుగుతుండగా.. కొందరు దుర్మార్గులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం హనుమాన్ గుడిని కూల్చి వేయడాన్ని తప్పుపట్టారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, కొండా విశ్వేశ్వర్ రెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఇక, దేశంలో కుల, మతాలు, ప్రాంతాలకు అతీతంగా ప్రజలంతా నరేంద్ర మోడీకీ, భారతీయ జనతా పార్టీకి మద్దతు పలుకుతున్నారని కొండా సంగీతారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ కార్పొరేషన్ లో ఆమె తన భర్త, చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా సంగీతారెడ్డి మాట్లాడుతూ.. మరోసారి నరేంద్రమోడీని ప్రధానిని చేయడానికి యావత్ దేశం మొత్తం సిద్ధమైందన్నారు.

# సమాజహితానికి పాల్పడేవారికి దైవానుగ్రహం సిద్ధిస్తుంది

## - కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**తరంగాలు-ఆమనగల్లు**

స్వార్ధ చింతన వీడి పరుల హితాన్ని కాంక్షించేవారికి ఎల్లప్పుడు దైవానుగ్రహం వుంటుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సమాజంలో శాంతి, సామరస్యాలు వెల్లివిరిసేందుకు ప్రతిఒక్కరు దైవ చింతన, ఆధ్యాత్మిక భావాలను అలవర్చుకోవాలని ఆయన కోరారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం ఆమనగల్లు పట్టణంలోని అంగడిబజార్ హనుమాన్ దేవాలయాన్ని నాగర్ కర్నూల్ జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీసింగ్, స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవికి ప్రజలందరి ఆధరణ చేకూరి భారీ మెజార్టీతో ఘనవిజయం సాధించేలా చూడాలని కోరుతూ ఆంజనేయస్వామికి వారు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే, జడ్పి వైస్ చైర్మన్ లను స్థానిక నాయకులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారుఈ కార్యక్రమంలో కెఎన్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా, కెఎన్ఆర్ జిల్లా అధ్యక్షులు విజయ్ రాథోడ్ నాయకులు.... ఆమనగల్లు మండల పరిషత్ అధ్యక్షులు అనిత విజయ్. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మానయ్య మండల అధ్యక్షులు జగన్. కృష్ణా నాయక్. పాల్గొన్నార ఫిరోజ్. ఖాదర్ కరీం. రఫీ. కొండల్. శీను నాయక్.నరేష్.తదితరులు పాల్గొన్నారు

# డప్పు వాయిస్తున్న ఎమ్మెల్యే



**తరంగాలు-అచ్చంపేట**

ఈరోజు నాగర్ కర్నూల్ జరిగే నామినేషన్ కార్యక్రమం మరియు బిజినపల్లిలో భారీ బహిరంగ సభకు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వస్తున్నారు కావున ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ విజయవంతం చేయాలని డప్పు వాయిస్తున్న.అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ .ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి,, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మోపతయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు, పాల్గొన్నారు.

# సూర్యుని మీద ఉమ్మితే నీ మొహం పైనే పడుతుంది

**-మోడీనీ విమర్శించే స్థాయి రేవంత్ రెడ్డికి లేదు**
**-భువనగిరి కోట పై కాషాయ జెండా ఎగరవేయడమే లక్ష్యం**
**-బూర నర్సయ్య గౌడ్ నామినేషన్ ర్యాలీలో ఎంపీ లక్ష్మణ్**



**తరంగాలు-హైదరాబాద్,**

మా అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ర్యాలీ కి వచ్చిన ప్రజలకు హనుమాన్ జయంతి శు భాకాంక్షలు తెలిపారు ఎంపీ రాజ్యసభ డా.లక్ష్మణ్.ఆయన బూర నర్సయ్య గౌడ్ నామినేషన్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండుటెండను సైతం లెక్క చేయకుండా భువనగిరి కోట పై కాషాయ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా కార్యకర్తలు సిద్ధమయ్యారన్నారు. అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నాడన్నారు. మోడీ నీ విమర్శించే స్తాయి రేవంత్ రెడ్డి కి లేదని ఆయన వ్యాఖ్యానించారు. సూర్యుని మీద అమ్మితే నీ మొహం పైనే పడుతుంది అనే విషయం రేవంత్ రెడ్డి తెలుసుకోవాలన్నారు లక్ష్మణ్. అంతేకాకుండా..'మచ్చ లేని నాయకుడు నరేంద్ర మోడీ.. ప్రపంచం గర్వపడే నాయకుడు నరేంద్ర మోడీ.. కాంగ్రెస్ పార్టీ కి మోదీని విమర్శించే అవకాశం లేక మతం పేరుతో రాజకీయాలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.. ఎగిరెగిరి పడుతున్న రేవంత్ రెడ్డి కి మీ ఓటు హక్కుతో కర్రు కాల్చి వాత పెట్టీ భువనగిరి ఖిల్లా రుచి చూపించాల్సిన అవసరం ఉంది.. మతం పేరుతో కాంగ్రెస్ రాజకీయాలు చేస్తుంది.. హైదరాబాద్ లో మతోన్మాద రాజకీయాలు చేసే రజాకార్ వారసులు మజ్లిస్ పార్టీ కి కాంగ్రెస్ కొమ్ము కాస్తుంది.. మరి ఇది మతపరమైన రాజకీయం కదా అని కాంగ్రెస్ నీ నేను ప్రశ్నిస్తున్నా.. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని మోది సబ్ కా సాత్ సబ్ కా వికాస్ ను ప్రవేశపెట్టాడు.. దీనితో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూర్చడమే మోది లక్ష్యం.. బీసీ, ఎస్సీ, ఎస్టీ లకు న్యాయం జరగాలంటే వర్గీకరణ జరగాల్సిందే అని నరేంద్ర మోదీ చెపుతున్నారు..

# జనాభా పెరుగుదల అభివృద్ధికి ఆటంకం

**-జనాభా నియత్రణ అత్యావశ్యకం**
**-అహారధాన్యాల కొరతకు అదే కారణం**



**తరంగాలు-న్యూఢిల్లీ**

ప్రపంచ జనాభాలో అత్యధికంగా ఉన్న దేశంగా భారత్ రికార్డులకు ఎక్కింది. చైనాను వెనక్కి నెట్టి 144 కోట్ల జనాభాతో మనం ముందు వరసలో నిలబడ్డాం. ఇది అభివృద్ధికి సూచిక కాదని గుర్తించాలి. వెనకబడి పోవడానికి..ఆర్థికంగా మరిందగా దెబ్బతినడానికి సూచికగా గుర్తించాలి. కొన్ని దేశాల్లో జనాభా పెరిగింది. కొన్ని దేశాల్లో జన సంఖ్య తగ్గుముఖం పట్టింది. వృద్ధుల సంఖ్య పెరిగి, యువ జనాభా తగ్గడం కూడా ఆందోళన కలిగించే విషయమే. తక్కువ భూభాగం కలిగి ..ఎక్కువ జనాభాతో బాధపడే దేశాలు అభివృద్ధిని సాధించలేవని ఈ సందర్భంగా పాలకులు గుర్తించాలి. ఈ అనుభవంతో జనభా నియంత్రణకు మనం నడుం బిగించకపోతే.. అధోగతి పాలవుతామని గుర్తించాలి. ఇలా జనాభా పెరుగుతూ పోతుంటే.. ఎంతగా పంటలు పండించినా తిండిగింజలు దొరకవు. అలాగే నిరుద్యోం పెరుగుతుంది. అధిక జనాభాతో బాధపడే దేశాల్లోని ప్రజలకు అన్ని సదుపాయాలూ కల్పించడం కష్టం. ఈ కారణంగానే చాలా దేశాలు వెనకబడే ఉంటున్నాయి. వాస్తవ పరిస్థితులను ప్రభుత్వాలు, ప్రజలు అర్ధం చేసుకోవాలి. జనాభాను తగ్గించుకుని, పేదరికాన్ని పారదోలాలి. లింగ వివక్షతను రూపు మాపి, సమానత్వాన్ని, మానవత్వాన్ని మెరుగు పరచి మానవ హక్కులను కాపాడాలి. ఇందుకు అనుగుణంగా జనాబా నియంతరణకు ఎవరికి వారు పాటుపడాలి. ఆధునిక ప్రపంచంలో చాలా గ్రామాల్లో తాగునీరు లేక వ్యాధుల బారిన పడుతున్నారు. నగరాలన్నీ మురికి కూపాలుగా మారిపోతున్నాయి. కుటుంబ పోషణార్ధం బాలలు వెట్టిచాకిరీ వైపు పయనిస్తున్నారు. బాలకార్మిక వ్యవస్థ పురుడు పోసుకోవడానికి ఆర్ధిక లేమి కారణమౌతున్నది. విద్యా సౌకర్యాలు లేక, పట్టించుకునే వారు కరువై వీధి బాలలుగా మారే వారి సంఖ్య ప్రస్తుత ఆర్ధిక సంక్షోభ నేపథ్యంలో పెరిగే అవకాశముంది.జనాభా పెరుగుదల వలన కలిగే దుష్పరిణామా లను క్యరాజ్యసమితి దశాబ్దాల క్రితమే కార్యాచరణ ప్రారంభించింది. పలు ప్రపంచ దేశాలు సైతం చేతనైన ప్రయత్నాలు చేస్తున్నాయి. అయితే ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా, ప్రపంచ ప్రజల, ప్రభుత్వాల ఆలోచనా విధానంలో మార్పు రాకపోతే ఫలితం శూన్యం. కాబట్టి జనాభా పెరుగుదల వలన కలిగే విపత్కర పరిణామాలపై ప్రజల్లో నిరంతర చైతన్యం కలిగించాలి. 800 కోట్లకు చేరువలోనున్న ప్రపంచ జనాభాకు అన్ని వసతులు సమకూర్చవలసిన బాధ్యత వాటిపై ఎంతైనా ఉంది. ఇప్పటికే అడవులను, పచ్చని భూములను ధ్వంసం చేసి, పర్యావరణాన్ని నాశనం చేసేశారు. దాని ఫలితాలను ప్రజలు చవిచూస్తున్నారు. సరైన వసతి లేదు. ఆహార భద్రత లేదు. విద్యా వైద్య సదుపాయాలు గగన కుసుమంలా మారాయి. జనాభాను గణనీయంగా తగ్గించుకునే అవకాశాలను ఆచరించాలి. జనాభాలో వృద్ధుల శాతం పెరుగడటంతో చైనా వన్ చైల్డ్ విధానానికి వీడ్కోలు చెప్పింది. ఇద్దరు పిల్లలను కనేందుకు జంటలకు అనుమతి ఇచ్చింది. ఇస్లామిక్ విప్లవం తర్వాత ఇరాన్‌లో జనాభా విస్ఫోటనం జరిగింది. కాని ప్రస్తుతం జనాభా తగ్గుముఖం పడుతున్నది. ఇటలీ జనాభా తరిగిపోయి, వృద్ధులు పెరిగిపోతున్నారు. జపాన్ జనాభాలో సగం మంది వృద్ధులు వుండే అవకాశాలున్నాయి. భారత జనాభా చైనాను అధిగమిస్తుందని అంచనా ఇప్పుడు నిజమయ్యింది. జన విస్ఫోటనం మధ్య మానవాళి ఎదుర్కొంటున్న ఆర్థిక, ఆహార, ఆవాస, తాగునీటి సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ విషయంలో ప్రపంచమంతా అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. ప్రపంచ దేశాలన్నీ నిర్దిష్టమైన ప్రణాళిక, కార్యాచరణతో సమిష్టి తత్వంతో ముందుకు సాగాలి. అందుకు ఏ దేశం ఆ దేశం కార్యాచరణ చేయాలి. ఇందులో భారత ప్రభుత్వం ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేయాలి. జనాభా నియంత్రణ అన్నది జాతీయ కార్యాచరణ కావాలి. ప్రజలను చైతన్యం చేయడంతో పాటు..బలవంతంగా నియంత్రణ పద్దతులు అవంబిచేలా చేయాలి. లేకుంటే దేశంలో ఆర్థిక సంక్షోభం బద్దలు కాగలదు.

# జగన్ పాలనలో తీవ్రంగా నష్టోయిన రాష్ట్రం

**-చుక్కల భూముల్లో భారీగా అక్రమాలు**
**-శ్రీకాకుళం కార్మికులకు ప్రత్యేక ఉపాధి**
**-పాతపట్నం ప్రజాగళం సభలో చంద్రబాబు**
**-జడ్జి ముందు ప్రమాణం చేసిన బాబు**



**తరంగాలు-శ్రీకాకుళం**

తండ్రి ఆస్తి మొత్తం కొట్టేసి చెల్లికి వాటా ఇవ్వకుండా.. అప్పు ఇచ్చిన దుర్మార్గుడు జగన్ అని టిడిపి అధినేత చంద్రబాబు విమర్శించారు. జగన్ పాలనలో రాష్ట్రం, ప్రజలు నష్టపోయారన్నారు. రైతుల పొలాల్లో సర్వే రాళ్లపైనా జగన్ తన ఫొటో వేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. శ్రీకాకుళం జిల్లా పాతపట్నంలో నిర్వహించిన ప్రజాగళం సభలో ఆయన ప్రసంగించారు. చుక్కల భూముల్లో భారీగా అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చి భూములు కొల్లగొట్టేందుకు కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. దేశంలో ఎక్కడ చూసినా శ్రీకాకుళం కార్మికులే ఉంటారు. మేం అధికారంలోకి వచ్చాక స్థానికంగానే ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. రాయితీపై వ్యవసాయ యంత్రాలు, పరికరాలు అందిస్తాం. వ్యవసాయంలో ఆధునిక సాగు విధానాలు తెచ్చి.. రైతులకు ఖర్చులు తగ్గిస్తాం అని హామీ ఇచ్చారు. ఐదేళ్లలో మీరు ఊహించని అభివృద్ధి చేసి చూపిస్తాం. పోలవరం సహా సాగునీటి ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం. ఉద్యోగుల పెండింగ్ బకాయిలు ఇస్తాం. డ్వాక్రా సంఘాలకు రూ.10లక్షల వరకు వడ్డీలేని రుణాలిస్తాం. మేం వచ్చాక ఇంటి పన్నులు నియంత్రణ చేస్తాం. పాతపట్నం ప్రజలు కొత్త చరిత్ర రాసేందుకు సిద్ధమయ్యారు. ఈ ఎన్నికల్లో ఉత్తరాంధ్రలో క్వీన్ స్వీప్ చేస్తున్నాం అని చంద్రబాబు అన్నారు. ప్రచార సభలో ఎంపి రామ్మోమన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు జడ్జి ముందు ప్రమాణం చేశారు. విజయనగరం జిల్లా పర్యటనలో ఉన్న చంద్రబాబు.. నగరంలోని గజపతినగరం సివిల్ జడ్జి కోర్టులో ఎన్నికల నామినేషన్ అఫిడవిట్ దాఖలు చేశారు. అనంతరం జడ్జి ఎదుట అఫిడవిట్‌తో చంద్రబాబు ప్రమాణం చేశారు. ఎందుకు ప్రమాణం చేయాల్సి వచ్చిందంటే.. కుప్పం టీడీపీ అభ్యర్థిగా చంద్రబాబు తరఫున ఆయన సతీమణి నారా భువనేశ్వరి నామినేషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ నెల 19న ఈ నానిమేషన్లు దాఖలు చేయడం జరిగింది. అయితే.. ఒకరి తరఫున మరొకరు నామినేషన్లు దాఖలు చేస్తే.. ఇలా జడ్జికి నామినేషన్ పత్రాలు సమర్పించి.. ప్రమాణం చేయాల్సి ఉంటుంది.. అందుకే భువనేశ్వరి నామినేషన్లు దాఖలు చేయగా.. చంద్రబాబు ఇప్పుడు ప్రమాణం చేశారు. ఇదిలా ఉంటే.. ఆంధ్రప్రదేశ్‌లో ఏప్రిల్ 18 నుంచి ప్రారంభమైన నామినేషన్ల పర్వం ఇంకా కొనసాగుతోంది. ఇప్పటికే వందల సంఖ్యలో అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయడం జరిగింది. మరికొన్ని స్థానాల్లో మార్పులు, చేర్పులు ఇంకా జరుగుతూనే ఉన్నాయి. ఇదిలా ఉంటే.. చంద్రబాబు విజయనగరం పర్యటనకు రావడంతో రసవత్తరంగా రాజకీయం మారింది. తమకు టిక్కెట్లు రాలేదని అలకబూని, పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్న నేతలతో కీలక సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున, మాజీ ఎమ్మెల్యే కెఎ నాయుడుతో బాబు చర్చించారు. సుమారు అరగంటపాటు అసంతృప్తులతో జరిగిన ఈ చర్చలు ఫలించాయి.

# మమతా బెనర్జీ గుండాలను

## తలకిందులుగా వేలాడదీస్తాం

**-మమతా బెనర్జీపై అమిత్‌షా తీవ్రస్థాయిలో విమర్శలు**



**తరంగాలు-రాయ్‌గంజ్,**

కేంద్రమంత్రి అమిత్ షా, తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) అధినేత్రి, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ రాష్ట్రంలో ఎన్నికల ప్రచారానికి వెళ్లిన అమిత్ షా, మమతా బెనర్జీ వైఫల్యాలను ఎండగట్టారు. సీఏఏ చట్టం ప్రకారం హిందూ శరణార్థులందరికీ పౌరసత్వం లభిస్తుందని ఆయన చెప్పారు. రాయ్‌గంజ్ నుంచి బీజేపీ ఎంపీగా పోటీ చేస్తున్న కార్తీక్ పాల్‌కి మద్దతు ఇచ్చేందుకు ఆయన బెంగాల్ వచ్చిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారు. 019లో రాయ్‌గంజ్ సీటును బీజేపీ గెలుచుకుంది. ఉత్తర బెంగాల్ స్థానం నుంచి తృణమూల్ ఎమ్మెల్యే కృష్ణ కళ్యాణిని పోటీకి దింపింది. రాష్ట్రంలోకి చొరబాట్లను మమతా బెనర్జీ ఆపనలేదని, చొరబాట్లను ఆపే సత్తా మోడీకి మాత్రమే ఉందని ఆయన అన్నారు. గతసారి మీరు 18 సీట్లు ఇస్తే మోడీ రామమందిరాన్ని ఇచ్చారు, ఈసారి మాకు 35 సీట్లు ఇవ్వండి, చొరబాట్లను ఆపుతాం అని అమిత్ షా అన్నారు. ఎన్నికలకు ముందు ఆ రాష్ట్రంలో సంచలనంగా మారిన సందేశ్‌ఖాలీ అంశాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. సందేశ్‌ఖాలీలో తమ ఓటు బ్యాంకుపై ఎలాంటి ప్రభావం పడకుండా మమతా బెనర్జీ మహిళల్ని హించారని, హైకోర్టు జోక్యంతో ఈ రోజు నిందితులు జైళ్లలో ఉన్నారని అమిత్ షా చెప్పారు. తృణమూల్ నేతలు సందేశ్‌ఖాలీ మహిళలపై అత్యాచారాలు, అఘాయిత్యాలతో ఆ ప్రాంతం అట్టుడికింది. మహిళలు నిందితుల్ని శిక్షించాలని పెద్ద ఉద్యమం చేశారు.బంగ్లాదేశ్ చొరబాట్లను మమతా సమర్థిస్తున్నారని, బీజేపీకి ఓటేస్తే టీఎంసీ గుండాలను తలకిందులుగా వేలాడదీస్తామని, సరిదిద్దుతామని అన్నారు. టీఎంసీ అవినీతికి పాల్పడుతోందని, గతంలో గడ్డితో కప్పబడిన ఇళ్లలో ఉండే వారు ప్రస్తుతం నాలుగు అంతస్తుల ఇళ్లు కలిగి ఉన్నారని, కార్లతో తిరుగుతున్నారని, ఇదంతా ప్రజల డబ్బే అని అమిత్ షా అన్నారు. మళ్లీ మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత పశ్చిమ బెంగాల్‌లో కేంద్రం ఎయిమ్స్ ఏర్పాటు చేస్తుందని హామీ ఇచ్చారు. మరోవైపు బీజేపీ మొదటిదశలో ఓటమిని గ్రహించిందని, అందుకే భయపడుతోందని, అందుకే నిరాధారమైన ప్రకటను ఇస్తున్నారని, కాషాయ శిబిరం ఘోరంగా పరాజయం పాలైందని మమతా బెనర్జీ సోమవారం ఆరోపించారు. సందేశ్‌ఖాలీ తమపై నింద జల్లేందుకు బీజేపీ వాడుకుంటోందని ఆరోపించారు. సీసీఏని పశ్చిమ బెంగాల్లో అనుమతించమని దీదీ స్పష్టం చేశారు.

# కొత్తకారు కొన్న దీప్తి సునయన.. ప్రత్యేకతలు ఏంటో తెలుసా..




దీప్తి సునయన.. తెలుగు ప్రేక్షకులకు పరిచయం అవసరం లేని పేరు. సోషల్ మీడియాలో ఆమె పేరు నిత్యం ట్రెండ్ అవుతూనే ఉంటుంది. ఒకప్పుడు డబ్స్మాష్ వీడియోస్ చేస్తూ పాపులర్ అయ్యింది. ఇక ఆ తర్వాత టిక్ టాక్ వీడియోస్.. యూట్యూబ్?లో షార్ట్ ఫిల్మ్స్ చేస్తూ ఫేమస్ కాగా.. అదే గుర్తింపుతో బుల్లితెరపై అతిపెద్ద రియాల్టీ షో బిగ్ బాస్ లోనూ ఛాన్స్ కొట్టేసింది. ఈ షో ద్వారా తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యింది. బిగ్ బాస్ తర్వాత మళ్లీ షార్ట్ ఫిల్మ్స్, కవర్ సాంగ్స్ చేస్తూ బిజీగా బిజీగా ఉంటుంది. తాజాగా దీప్తి సునయన కొత్త కారు కొనుగోలు చేసింది. అయితే అందరిలాగా బెంజ్, ఆడి అంటూ లగ్జరీ బ్రాండ్స్ కాకుండా డిఫరెంట్ కారు కొనుగోలు చేసింది. టాయోటాలో హై లక్స్ అనే వాహనాన్ని కొనుగోలు చేసింది. అలాగే ఈ వాహనంలో చాలా ప్రత్యేకతలు ఉన్నాయి. ఈ వాహనం స్పెషాలిటీ ఏమిటంంటే డ్రైవర్ తోపాటు మరో ముగ్గురు ఏసీ క్యాబిన్లో కూర్చొవచ్చు. అలాగే వెనక లగేజీ పెట్టుకోవడానికి స్పేస్ ఉంటుంది. ఇలాంటి వాహనాలను ఫారెన్ లో క్యారవాన్లుగా మార్చుకునేందుకు ఛాన్స్ ఉంటుంది. అలాగే ఈ వాహనం బేసిక్ మోడల్ దాదాపు రూ. 30 లక్షలు ఉంటుంది.. ఇక హై ఎండ్ మోడల్ అయితే రూ.37 లక్షల వరకు ఉంటుంది. దీప్తికి ఇప్పుడు ఇలాంటి వాహనంతో ఏంటీ పని ?.. ఎందుకు తీసుకుంది ఇలాంటి ప్రత్యేక వాహనం అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. అలాగే దీప్తి సునయనకు ఫ్యాన్స్ విషెస్ తెలుపుతున్నారు దిలా ఉంటే.. దీప్తి సునయనకు సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్ ఉంది. ఇన్స్టాలో చాలా యాక్టివ్ గా ఉంటూ నిత్యం ఫోటోషూట్స్, రీల్స్ చేస్తూ సందడి చేస్తుంటుంది. ఇక ఆమె చేసే కవర్ సాంగ్స్ యూట్యూబ్ లో మిలియన్ వ్యూస్ తో ట్రెండ్ అవుతుంటాయి. షార్ట్ ఫిల్మ్స్, టిక్ టాక్ వీడియోస్ ద్వారా గుర్తింపు తెచ్చుకున్న దీప్తి.. యూట్యూబర్ షణ్ముక్ జస్వంత్ తో ప్రేమ, బ్రేకప్ గురించి అందరికి తెలిసిందే.

# క్వీన్ ఆఫ్ మాస్ గా మారిన టాలీవుడ్ చందమామ..



టాలీవుడ్ చందమామ సెకండ్ ఇన్నింగ్స్ లో జోరు చూపిస్తుంది.. భగవంత్ కేసరి సినిమాతో రీ ఎంట్రీ ఇచ్చిన కాజల్ అగర్వాల్.. ఇప్పుడు సినిమాల స్పీడ్ పెంచింది. ఓ వైపు కమర్షియల్ మూవీస్ లో నాటిస్తూనే మరో వైపు లేడి ఓరియెంటెడ్ మూవీ కూడా చేస్తుంది. పెళ్లయ్యాక సినిమాలు తగ్గిస్తుందని అంతా అనుకున్నారు కానీ.. కాజల్ బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తోంది. ఇప్పుడు ఆమె నటించిన 'సత్యభామ మూవీ' తో ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా మూవీ టీమ్ నుంచి ఓ అప్డేట్ వచ్చింది . ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించారు. దానితో పాటు టీజర్ మూవీ టీజర్ కూడా విడుదలైంది. 'సత్యభామ' సినిమాలో కాజల్ అగర్వాల్ గతంలో కంటే భిన్నంగా కనిపించనుంది. ఈ సినిమాలో ఆమె పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనుంది. ఇప్పుడు విడుదలైన టీజర్లో తుపాకీతో సందడి చేసింది. కాజల్ ను చూడగానే అభిమానులు వావ్ అంటున్నారు. ఈ సినిమా కోసం ఆమె అభిమానులు ఎదురుచూస్తున్నారు. సత్యభామ' సినిమా విడుదల తేదీని టీజర్ ద్వారా వెల్లడించారు. ఈ సినిమా మే 17న విడుదల కానుంది. ఈ చిత్రాన్ని ఇండియాలోనే కాకుండా విదేశాల్లో కూడా విడుదల చేయాలని నిర్మాతలు భావిస్తున్నారు. ఈ సినిమాలో కాజల్ అగర్వాల్ ఏసీపీ సత్యభామ పాత్రను పోషించింది. విశేషమేమిటంటే.. ఈ టీజర్ను షేర్ చేసిన నిర్మాత కాజల్కి టైటిల్ని పెట్టారు. కాజల్ని 'క్వీన్ ఆఫ్ మాస్' అని రాసుకొచ్చారు. ఈ టైటిల్ చూసి అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇది కాకుండా కాజల్ అగర్వాల్ 'ఇండియన్ 2' సినిమాలో కూడా నటించింది. ఈ చిత్రం కూడా విడుదలకు సిద్ధంగా ఉంది. మొత్తానికి కాజల్ అభిమానులు 'సత్యభామ', 'ఇండియన్ 2' సినిమాల ద్వారా బ్యాక్ టు బ్యాక్ ఎంటర్ టైన్ మెంట్ పొందనున్నారు.

# డబుల్ ఇస్మార్ ఆలస్యానికి ఎవరు కారణం ?



'డబుల్ ఇస్మార్ట్' షూటింగ్ ఆగడానికి హీరో రామ్ కారణమని, రెమ్యూనరేషన్ ఇస్తే గానీ మిగతా షూటింగ్ చెయ్యనని పట్టుబట్టి కూర్చున్నాడని, కొద్ది రోజులుగా నెట్టింట వార్తలు హల్చల్ చేస్తున్నాయి. రామ్ ఇలా చేశాడా అంటూ..ప్రస్తుతం టాలీవుడ్లో ఇదే హాట్ టాపిక్గా మారింది. రామ్ పోతినేని, పూరి జగన్నాథ్ కాంబినేషన్లో వచ్చిన 'ఇస్మార్ట్ శంకర్' ఎంతటి భారీ విజయాన్ని అందుకుందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇండస్ట్రీ, ట్రేడ్ వర్గాలు ఆ స్థాయి విజయం సాధిస్తుందని ఊహించలేదు. దర్శకుడు పూరి జగన్నాథ్ 'టెంపర్' తర్వాత తీసిన ఏ సినిమా కూడా సరిగా ఆడలేదు. టెంపర్ తర్వాత వరుస ఫాపులు ఉన్నా, అతని కమిట్మెంట్ మీద రామ్ నమ్మకం ఉంచారు. అయితే అతని నమ్మకం వమ్ము కాలేదు. ఇస్మార్ శంకర్తో రామ్కి బ్లాక్బస్టర్ ఇచ్చారు. ఆ తర్వాత 'లైగర్'తో పూరి భారీ డిజాస్టర్ తన ఖాతాలో వేసుకున్నారు. అయినా రామ్ అతనితో సినిమా చెయ్యడానికి రెడీ అయ్యారు. 'ఇస్మార్ట్ శంకర్'కు కొనసాగింపుగా 'డబుల్ ఇస్మార్ట్' మొదలుపెట్టారు. టాలీవుడ్లో సినిమా ప్రారంభం రోజే విడుదల తేదీ ప్రకటించే ఏకైక దర్శకుడు పూరి. అత్యంత వేగంగా సినిమా పూర్తి చేసే ఆయన ఈ చిత్రాన్ని పూర్తి చేయడానికి చాలా టైమ్ తీసుకుంటున్నారు. అయితే అందుకు కారణం రామ్ అని రూమర్స్ మొదలయ్యాయి. 'డబుల్ ఇస్మార్ట్' షూటింగ్ ఆగడానికి రామ్ రీజన్ అని, రెమ్యూనరేషన్ ఇస్తే గానీ మిగతా షూటింగ్ చెయ్యనని పట్టుబట్టినట్లు పుకార్లు షికారు చేస్తున్నాయి. అయితే అసలు విషయం అది కాదని, మ్యాటర్ వేరే ఉందని ఇన్ సైడ్ వర్గాలు చెబుతున్నాయి. 'డబుల్ ఇస్మార్ట్'కు ఇంత రెమ్యూనరేషన్ అని ముందు మాట్లాడుకున్నా హీరోకి టోకెన్ అడ్వాన్స్ తప్ప ఇంకేమీ ఇవ్వలేదని సమాచారం. అయినా డబ్బుల కోసం చూడకుండా రామ్ షూటింగ్ దాదాపుగా పూర్తి చేశారు. నిర్మాతలపై భారం తగ్గించడానికి ప్రాఫిట్ షేరింగ్ బేసిస్ మీద 'డబుల్ ఇస్మార్ట్' చెయ్యడానికి అంగీకరించాడట. ఇది అసలు మ్యాటర్ అని ఇన్సై డ్ వర్గాల నుంచీ సమాచారం.అయితే షూటింగ్ ఆగడానికి వేరే కారణాలున్నాయని తెలుస్తోంది. ప్రస్తుతం మార్కెట్ అంత బాగోలేదు. డిజిటల్, శాటిలైట్ రైట్స్ ఊపు ఇంతకు ముందు ఉన్నట్లు ఇప్పుడు లేదు. ఎలక్షన్స్ సమయం కావడంతో ఫైనాన్స్ కాస్త కష్టంగా మారింది. అందువల్ల, షూటింగ్ ఆగిందని యూనిట్ సభ్యుల నుంచి సమాచారం.

# ఏం ఉన్నాడ్రా బాబు.. లాంగ్ హెయిర్ తో ప్రభాస్ న్యూలుక్ సూపర్..



యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం చేతినిండా సినిమాలతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. బ్యాక్ టూ బ్యాక్ మూవీ షూటింగ్స్?లో పాల్గొంటున్నాడు. వీలైనంత త్వరగా తన ప్రాజెక్ట్స్ అడియన్స్ ముందుకు తీసుకురావాలని ప్రయత్నిస్తున్నారు. వరుస సినిమాలతో క్షణం తీరిక లేకుండా గడుపుతున్న ప్రభాస్ ఫ్యాన్స్ ముందుకు వచ్చి చాలా రోజులైంది. అలాగే అటు నెట్టింట కూడా డార్లింగ్ ఫోటోస్, వీడియోస్ కనిపించడం లేదు. అయితే ఇప్పుడు గత రెండు మూడు రోజులుగా ప్రభాస్ కు సంబంధించిన కొన్ని వీడియోస్, ఫోటోస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ప్రస్తుతం ప్రభాస్ నటిస్తున్న కల్కి మూవీ సెట్ లో కొందరు అభిమానులతో ఫోటోస్ దిగారు ప్రభాస్. ఇందుకు సంబంధించిన పిక్స్ నెట్టింట వైరలవుతుండగా.. ప్రభాస్ న్యూలుక్ చూసి ఆశ్చర్యపోతున్నారు ఫ్యాన్స్. ఇప్పుడు నెట్టింట వైరలవుతున్న ఫోటోస్ ప్రభాస్ లాంగ్ హెయిర్ తో బరువు తగ్గి.. చాలా స్లిమ్ గా కనిపిస్తూ ఒకప్పటి డార్లింగ్ ను గుర్తుకు తెస్తున్నారు. ఇక ఇప్పుడు డార్లింగ్ న్యూలుక్ చూసి ఆశ్యర్యపోతున్నారు ఫ్యాన్స్. డార్లింగ్ ఈజ్ బ్యాక్.. ప్రభాస్ న్యూలుక్ కిర్రాక్.. ఏమున్నాడ్రా బాబు అంటూ కామెంట్స్ చేస్తున్నారు. అలాగే ప్రభాస్ కొత్త లుక్ కల్కి సినిమాలోనిదా ? లేదా రాజాసాబ్ మూవీ కోసమా? అంటూ సందేహాలు వ్యక్తం చేస్తున్నారు మరికొందరు ఫ్యాన్స్. ఇప్పుడు ప్రభాస్ న్యూలుక్ మాత్రం నెట్టింట తెగ ట్రెండ్ అవుతుంది. ఇదిలా ఉంటే.. డైరెక్టర్ నాగ్ అశ్విన్ దర్శకత్వంలో ప్రభాస్ నటిస్తున్న కల్కి ప్రాజెక్ట్ పై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న ఈ మూవీలో కమల్ హాసన్, అమితాబ్ బచ్చన్, దిశా పటాని, దీపికా పదుకొణె కీలకపాత్రలు పోషిస్తున్నారు. నిజానికి ఈ మూవీని మే9న రిలీజ్ చేయాల్సి ఉంది. కానీ ప్రస్తుతం ఎలక్షన్స్ హడావిడి ఉండడంతో ఈ చిత్రాన్ని వేసినట్లుగా టాక్ నడుస్తుంది

# హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపిన చిరు



మెగాస్టార్ చిరంజీవికి హనుమంతుడు అంటే ఎంత ఇష్టమో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కొణిదెల శివ శంకర వరప్రసాద్ గా ఉన్న అతడి పేరుని హనుమన్ మీద ఇష్టంతో చిరంజీవిగా మార్చుకున్నాడు. అయితే హనుమాన్ జయంతి ఈ సందర్భంగా పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. తాజాగా మెగాస్టార్ కూడా హనుమ జన్మదినం పురస్కరించుకుని తెలుగు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపాడు. అందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు ! ఆ హనుమంతుడి అకుంఠిత దీక్ష , కార్యదక్షత,సూక్ష్మ బుద్ధి, ధైర్య సాహసాలు మనందరికీ ఎల్లపుడూ స్ఫూర్తి దాయకం అంటూ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశాడు. దీనితో తాను నటిస్తున్న తాజా చిత్రం విశ్వంభర సెట్స్ నుంచి హనుమంతుడి ఫొటో పంచుకున్నాడు.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com